దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ యాదవ్ M.A, M.Ed, M.Phil, L.L.B

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 284 | ది. 23-1-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 284 | Date : 23-1-2026 | Friday | Pages : 8 | Rs.1/- |

## పారిశ్రామికవేత్తల ఆలోచనలు పంచుకునే వేదిక దావోస్

- యువశక్తి, సమర్థ నాయకత్వంతో భారత్‌లో కంపెనీల స్థాపనకు అవకాశాలు : సీఎం చంద్రబాబు
- ఏపీలో టాటా ప్రాజెక్టుల పూర్తికి సహకారం అందిస్తాం : చంద్రశేఖరన్
- దావోస్‌లో ముఖ్యమంత్రితో టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ భేటీ
- ముగిసిన సీఎం 4 రోజుల దావోస్ పర్యటన...స్వదేశానికి తిరుగుప్రయాణం








**దావోస్, జనవరి 22 (వార్తాప్రభ) :** ప్రపంచ పారిశ్రామిక రంగంలో వస్తోన్న మార్పులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు దావోస్ వేదిక ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీని గ్లోబల్ బ్రాండ్‌గా నిలిపేందుకు, కొత్త పాలసీలపై మార్కెట్ స్పందన అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో నిర్వహించిన చర్చల ఫలితంగా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీలో గ్రౌండ్ అయ్యాయని సీఎం వెల్లడించారు. దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని అడిగి చంద్రశేఖరన్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ...మూడు రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఏఐ, అగ్రికల్చర్, టూరిజం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలను వివరించారు. గతంతో పోలిస్తే భారత్ పట్ల ప్రపంచ దిగ్గజ కంపెనీలు మరింత ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. యువశక్తి, సమర్థ నాయకత్వం, అనుకూల విధానాల కారణంగా నేడు ప్రతి రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు విస్తృత అవకాశాలు పెరిగాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజ కంపెనీల ఆలోచనలు, తన అనుభవాలను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ ముఖ్యమంత్రితో పంచుకున్నారు. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతిలో క్వాంటం వాలీ, కర్నూలులో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేకంగా టాటా ట్రస్ట్ నుంచి అధికారులను పంపి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చంద్రశేఖరన్ తెలిపారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపడుతున్న టూరిజం ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. అలాగే రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ రంగంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని టాటా గ్రూపును సీఎం కోరారు. రాష్ట్రంలో టాటా గ్రూప్‌నకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేయగా, వాటన్నింటినీ సమీక్షించి ప్రాజెక్టుల పూర్తికి సహకారం అందిస్తామని టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ హామీ ఇచ్చారు.

**4 రోజులు...36కు పైగా సమావేశాలు..** నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం సీఎం చంద్రబాబు స్వదేశానికి బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్‌కు చేరుకున్న అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర సచివాలయానికి వెళ్తారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా సమావేశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్నారు.

## తెలంగాణ ఏ.ఐ. ఇన్నోవేషన్ హబ్‌కు అపూర్వ స్పందన






**దావోస్,జనవరి 22 (వార్తాప్రభ) :** దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2026 సమావేశాల్లో తెలంగాణ ఏ ఐ ఇన్నోవేషన్ హబ్ కు అంతర్జాతీయ స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో ఏర్పాటు కానున్న గ్లోబల్ ఏ ఐ అకాడమీకి పియర్సన్ సహకారం అందించనుంది. ఏ ఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో తన నైపుణ్యాన్ని పియర్సన్ ఉపయోగించనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఏ ఐ శిక్షణ అందించి భవిష్యత్ తరాలకు నైపుణ్యం కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎంఓయూ కుదుర్చుకున్న బృందాన్ని ఆయన అభినందించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏ ఐ సిటీ నిర్మాణానికి అవసరమైన పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని ప్రముఖ టెక్ కంపెనీలు ఉన్నాయని, ప్రతిభ, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఐటీ, పరిశ్రమలు) సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పియర్సన్‌తో కలిసి ఉన్నత నైపుణ్యాల కలిగిన మానవ వనరుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టు త్వరితగతిన అమలుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జార్జ్‌టౌన్ యూనివర్సిటీకి చెందిన ఏ ఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఆరోగ్య రంగంలో ఏ ఐ ఆధారిత పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అనువర్తిత పరిశోధనలకు ఇది దోహదపడనుంది. అలాగే దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్ తో కుదిరిన ఎంఓయూ ద్వారా స్టార్టప్‌ల అభివృద్ధికి అవకాశాలు అన్వేషించనున్నారు. రెండు దేశాల మార్కెట్లు, ఎకోసిస్టమ్‌లపై అవగాహన కల్పించడంతో పాటు, అంతర్జాతీయ సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించనున్నారు.

## ప్రజల ఆస్తులను భక్షించిన జగనన్న భూరక్ష పథకం

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో 22ఎను దుర్వినియోగం చేశారు
- చంద్రబాబు కాలి గోటికి కూడా సరిపడని జగన్ రెడ్డి
- కొత్త పాస్ పుస్తకంలో 15 రకాల భద్రతాపరమైన అంశాలు
- మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్




**అమరావతి,జనవరి 22 (వార్తాప్రభ) :** అబద్దాలను అలవాటుగా చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి భూములు, రీ సర్వేపై అసత్యపు విషం కక్కారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వేను 2018లోనే జగ్గయ్య పేట మండలం తక్కెళ్లపాడు గ్రామంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అప్పుడే రీ సర్వేను అత్యాధునిక టెక్నాలజీతో చేసేందుకు ఆర్వోఆర్ చట్టంలో మార్పులు తీసుకువస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. కానీ జగన్ రెడ్డి మాత్రం తానే రీ సర్వేను కనిపెట్టినట్లు క్రిమినల్ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత జగన్ కు లేదన్నారు. చంద్రబాబు కాలిగోటి కూడా జగన్ సరిపోడన్నారు. వైసీపీ ప్రభుత్వం రీ సర్వేను పూర్తిగా తప్పుల తడకగా నిర్వహించిందని, అందుకే ప్రజలు రీ సర్వే పై తమ ప్రభుత్వానికి 2.7 లక్షల ఫిర్యాదులు చేశారని చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అడ్డం పెట్టుకొని ప్రజల భూములను భక్షించేందుకు వీలుగా రీ సర్వేను నీరు కార్చారన్నారు. అందువల్లే గత ప్రభుత్వ రెవెన్యూ పాపాలపై 70 శాతం ప్రజల నుండి తమకు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ నేతలకు భూములు అమ్మనివారని బెదిరించేందుకు ఆ భూములన్నీ 22ఎ నిషేధిత జాబితాలో పెట్టారని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో భూ సంస్కరణలను అమలు చేస్తోందని, రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి 22ఎ భూములను చాలా వరకు నిషేధిత జాబితా నుండి తొలగించిందని చెప్పారు.

**జగన్ రెడ్డి క్రెడిట్ మాకు అక్కర్లేదు..** చంద్రబాబు 8 పదుల వయస్సులోనూ ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్నారని, ఇప్పుడు కూడా దావోస్ లో రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అదీ ఆయన క్రెడిట్ అని అన్నారు. అయితే గులకరాయి, కోడి కత్తి, బాబాయి గొడ్డలి లాంటివి జగన్ రెడ్డి క్రెడిట్ అని, ఆ క్రెడిట్ తమకు అస్సలు అక్కర్లేదని అన్నారు. తమకు అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజం కోసం పనిచేయడమే తమ నాయకుని లక్ష్యమని అన్నారు.

**నీ బొమ్మల పిచ్చి కోసం ప్రజాధనం ఖర్చు చేస్తావా?..** జగన్ రెడ్డి తన ప్రచార పిచ్చి కోసం సర్వే రాళ్లపై, పాస్ పుస్తకాలపై తన బొమ్మలు ముద్రించుకునేందుకు 700 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసారని అన్నారు. ప్రజా ధనాన్ని సొంత ప్రచారం కోసం ఖర్చు చేసే అధికారం జగన్ కు ఎక్కడదని ప్రశ్నించారు. పాస్ పుస్తకాలను కూడా తప్పుల తడకగా ప్రచురించారని, తన బొమ్మ, భూమికి సంబంధించిన ఒకటి రెండు వివరాలు తప్ప ఏ ఒక్కటీ అందులో సరిగ్గా లేదని అన్నారు. తాము రాజముద్రతో పాస్ పుస్తకం ఇచ్చామని, అందులో దాదాపు 15కు పైగా భద్రతా అంశాలను జోడించి ఇచ్చామని చెప్పారు. అర్బన్ ప్రాంతంలో భూముల విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉన్న చోట రేట్ల పెంపుదలపై కసరత్తు చేస్తున్నామని, ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## సిపిఐ శతాబ్ది ముగింపు వేడుక మరో వందేళ్లకు స్ఫూర్తి

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ
- పారిశ్రామిక విధానంపై సీఎం శ్వేత పత్రం విడుదల చేయాలి
- రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య డిమాండ్




**విజయవాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** మరో వంద సంవత్సరాలకు స్ఫూర్తిలా సీపిఐ శతవార్షికోత్సవ ముంగిపు సభ ఈ నెల 18న భారీ ఎత్తున ఖమ్మం నగరంలో జరిగిందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం విజయవాడలోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గసభ్యులు రావుల వెంకయ్య, ఏపీ కంట్రోల్ కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె. రామకృష్ణ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో కార్మికులు, రైతులు, కష్టజీవులు, మహిళలు, విద్యార్థులు శతవార్షికోత్సవ ముగింపు సభలో పాల్గొన్నారన్నారు. ఒక రాజకీయ పార్టీ వంద సంవత్సరాల పాటు నిలబడటమే గొప్ప విషయమైతే వంద సంవత్సరాల ముగింపు సభ మరో వంద సంవత్సరాలకు స్ఫూర్తినిచ్చే పద్ధతుల్లో జరిగిందన్నారు. ర్యాలీని జయప్రదం చేసిన కమ్యూనిస్టు శ్రేణులు, రెండు రాష్ట్రాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తరపున విప్లవాభినందనలు తెలియజేశారు. అలానే పార్టీ జాతీయ సమితి సమావేశాలు కూడా ఈ నెల 20,21 తేదీల్లో ఖమ్మంలో జరిగాయని, ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు సీపీఎం జనరల్ సెక్రటరీ ఎం.ఏ. బేబి, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపంకర భట్టాచార్య, ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ దేవరాజన్, కాంగ్రెస్ పార్టీ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తదితరులు హాజరయ్యారన్నారు. భారతదేశంలో నేడు నెలకొన్న ప్రమాదకరమైన పరిస్థితులు ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టుల ముందు ఉన్న కర్తవ్యం అనే అంశంపై సెమినార్ జరిగిందన్నారు. ప్రధానంగా ప్రపంచ, దేశ వ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చాలా సీరియస్, లోతుగా చర్చించామన్నారు. ఈ రోజు ప్రపంచంలో ఒక రకమైన భయోత్పాతాన్ని సృష్టించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అందరినీ బెదిరిస్తున్నారన్నారు. గతంలోనూ సామ్రాజ్యవాదులు, వారి దుశ్చర్యలు చూశాము కానీ ఇవేళ మరింత బరితెగించి పరాకాష్టకు చేర్చే పద్ధతుల్లో ఒక దేశ అధ్యక్షుడిని, అతని భార్యను కూడా కిడ్నాప్ చేసి వాళ్లను తీసుకువచ్చి అమెరికన్ జైలులో నిర్బంధించి అక్కడి చట్టాల ప్రకారం వారిని ప్రాసిక్యూషన్ చేస్తానని చెబుతున్నాడంటే పరిస్థితులు ఏ విధంగా మారాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కడా చూడలేదన్నారు. ఇలాంటి ఘోరమైన పరిస్థితులు ప్రపంచంలో ఉన్నాయన్నారు. ఇలా అనేక దేశాలను ట్రంప్ బెదిరిస్తున్నారని అన్నారు. ప్రతి దేశాన్ని బెదిరించే పద్ధతుల్లో చివరకు నాటో కూటమిలో ఉన్న దేశాలను కూడా బెదిరించే స్థాయికి ఇవేళ ట్రంప్ దిగజారి ప్రవర్తిస్తున్నారని రామకృష్ణ మండిపడ్డారు. ఆయన ప్రపంచంలో పెత్తందారీ పోకడలు తీసుకువస్తున్నారన్నారు.

## హోంమంత్రి అనితను కలిసిన కానిస్టేబుల్ జయశాంతి

- జయశాంతి కుటుంబం యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి.
- మంత్రిని కలవడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన జయశాంతి.



**విజయవాడ, జనవరి 22 (వార్తాప్రభ) :** కానిస్టేబుల్ జయశాంతి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను గురువారం ఉదయం విజయవాడలో కలిశారు. ఆమెతో కలిసి మంత్రి అనిత అల్పాహారం చేశారు. రంగంపేటకు చెందిన జయశాంతి ఇటీవల విధి నిర్వహణలో లేకపోయినా బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్ ను చక్కదిద్దారు. విషయం తెలుసుకున్న మంత్రి అనిత రెండ్రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. ఆ సంభాషణలో మంత్రిని కలవాలనుందని జయశాంతి కోరారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ ను పిలిపించుకొని వారితో కలిసి అనిత అల్పాహారం చేశారు. ఆమె కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జయశాంతి పిల్లలతో మంత్రి సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత కానిస్టేబుల్ జయశాంతి కుటుంబ సభ్యులను సత్కరించారు. మంత్రిని కలవడం పట్ల జయశాంతి ఆనందం వ్యక్తం చేశారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో వైసిపి ముందుంటుంది

-మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి



**తాడేపల్లి, జనవరి 22 (వార్తాప్రభ) :** బీసీలు అంటే బ్యాక్ వార్డ్ క్లాసులు కాదు...! వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి బ్యాక్ బోన్ క్లాసులు అని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర బార్ కౌన్సిల్లో మెంబరుగా పోటీ చేస్తున్న బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చంద్రగిరి విష్ణువర్ధనరావు, వైఎస్‌ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పూనూరు గౌతమ్ రెడ్డి ఇరువురు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. 2022-23 సంవత్సరంలో విష్ణువర్ధన్ బిబిఎ అధ్యక్షునిగా వున్న సమయంలో నాటి ముఖ్యమంత్రి దాలో వైఎస్ జగన్మోహనరెడ్డి విజయవాడ నూతన కోర్టు కాంప్లెక్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ ఎన్నికలలో విష్ణువర్ధన్ పోటీ చేస్తున్నారని గౌతమ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి తెలిపారు.

## గీతం కు హై కోర్ట్ షాక్ !

- మూడు వారాల్లో 54 కోట్లు చెల్లించాల్సిందే అంటూ ఆదేశం..
- వర్శిటీ కి చెంపపెట్టు లా మారిన కోర్ట్ తీర్పు..

**హైదరాబాద్, జనవరి 22 (వార్తాప్రభ) :** సంగారెడ్డి సర్కిల్, రుద్రారం సెక్షన్ పరిధిలోని గీతం యూనివర్సిటీ కు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థకు 118 కోట్ల రూపాయల విద్యుత్ బకాయి పడిన విషయం తెల్సిందే.సంస్థ పరిధిలో వివిధ సర్కిళ్ల నుండి డిస్కం కు దాదాపు 2400 కోట్ల రూపాయలు కోర్టు కేసులతో లింక్ అయివున్నాయి. ఈ మొండి బకాయిల వసూళ్ళలో భాగంగా గతేడాది జులై లో సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దానిలో భాగంగా బకాయిదారులందరికి డిస్కనెక్షన్ నోటీసులు జారీ చేసారు. కొంత మంది వినియోగదారుల నుండి దాదాపు 500 కోట్ల రూపాయిల మేర వసూలయ్యాయి. అయితే గీతం యూనివర్సిటీ మాత్రం బకాయి చెల్లించకుండా గౌరవ హై కోర్ట్ ను ఆశ్రయించింది. కేసును విచారించిన ఇద్దరు గౌరవ న్యాయ మూర్తులతో కూడిన హైకోర్ట్ బెంచ్ మూడు వారాల్లోగా 50 % అనగా 54 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయాల్సిందిగా వర్శిటీ యాజమాన్యాన్ని ఆదేశించింది. కోర్ట్ తీర్పు యూనివర్సిటీ యాజమాన్యానికి చెంప పెట్టు లా మారింది.

## ఉబ్బసం వ్యాధిని నిర్లక్ష్యం చేయరాదు - డాక్టర్ అనిల్ కుమార్




**విజయవాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** "ఉబ్బసం ఏ వయస్సువారికైనా రావచ్చు. ఉబ్బసానికి ప్రధాన కారణం ఎలర్జీ. ఉబ్బసం ఎందుకు వస్తుంది, నివారణ ఎలా అనేది ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం" అని ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డా.ఎకె. అనిల్ కుమార్ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హటరీమ్ డాసమరం అధ్యక్షతన గురువారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "ఉబ్బసం" అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఉబ్బసానికి ముఖ్యంగా పరిసరాలలోని దుమ్ముధూళి, పూలపుప్పొడి, పెంపుడు జంతువుల వెంట్రుకలు కారణాలు అన్నారు. చల్లగాలి, కొన్ని ఆహార పదార్థాలు, మానసిక వత్తిడి, కొన్ని రకాల మందులు, ధూమపానం, రకరకాల ఇన్ఫెక్షన్లు, వ్యాయామం కూడా ఉబ్బసం తత్వం ఉన్నవాళ్ళకి ఉబ్బసం ప్రకోపించేటట్లు చేస్తాయన్నారు. ఉబ్బసం ప్రకోపించే కారణాలని గుర్తించి వ్యవహరిస్తే ఉబ్బసాన్ని చాలావరకు అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ఉబ్బసం వచ్చినవాళ్ళల్లో ముఖ్యంగా ఆయాసం, పిల్లికూతలు ఉంటాయన్నారు. అలాగే ఛాతిలో నొప్పి, నిద్ర పట్టకపోవడం, తలనొప్పి, అలసట, దగ్గు, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలూ ఉంటాయన్నారు. కొన్ని వృత్తుల్లో ఉన్నవాళ్ళకి, కొన్ని రకాల శ్వాసకోశ వ్యాధులు ఉన్నవాళ్ళకి కూడా ఉబ్బసం వస్తుందన్నారు. ఉబ్బసాన్ని స్పైరోమీటర్ టెస్టు ద్వారా నిర్ధారణ చేసుకోవచ్చన్నారు. అలాగే ఉబ్బసం రావడానికి కారణమైన ఎలర్జీలని గుర్తించడానికి ప్రత్యేకమైన కొన్ని స్కిన్ టెస్టులు తోడ్పడతాయన్నారు. ఉబ్బసం బాధ నివారణలో ఇన్హేలర్స్ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. చాలామందిలో ఇన్హేలర్స్ అనేవి ఉబ్బసం బాగా ముదిరినవాళ్ళల్లోనే వాడతారనే దురభిప్రాయం ఉందన్నారు. ఇనేహేలర్స్ని మొదటినుంచే వాడితే చక్కని ఉపశాంతి, ఆరోగ్య రక్షణ చేకూరుతుందన్నారు. ఇనేలర్స్ రిలీవర్స్, కంట్రోలర్స్, ప్రివెంటర్స్ అని మూడు రకాలుగా ఉంటాయన్నారు. ఉబ్బసం ఉన్నప్పటికీ చికిత్సని సక్రమంగా పొందినట్లయితే సుఖవంతంగా జీవించవచ్చన్నారు. సదస్సులో పాల్గొన్న అనేకమంది పలు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో బాపులపాడు లో పశు వైద్య శిబిరం

### ఉచితంగా మందులు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జనవరి 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరంను గన్నవరం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మే-రకు గురువారం బాపులపాడు లో ప్రారంభించారు.ఈ శిబిరశీ లో పశువులకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ,వ్యాధి నిర్ధారణ పరీక్షలు,వ్యాధి నిరోధక టీకాలు అందించారు.పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ సి కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్,ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, ఏ ఎం సి డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, పి ఎ..సి ఎస్ చైర్మన్ వడ్డి నాగేశ్వరావు, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ ,బీజేపీ నాయకులు తోట మురళీధర్, వీరమాచినేని నాగయ్య,పశు సంవర్ధక శాఖ ఏ డి, మన్నే ప్రమీలరాణి,డాక్టర్స్, రైతులు పాల్గొన్నారు.

## రేపు మైలవరం పట్టణంలో 'నో టు డ్రగ్స్' వాక్ థాన్

**మైలవరం,జనవరి 22 (వార్తాప్రభ) :** ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యం లో ఈ నెల 24వ తేదీన మైలవరం పట్టణంలో 'నో టు డ్రగ్స్' వాక్ థాన్ నిర్వహించనున్నట్లు ఆ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. పోతినేని రమేష్ బాబు గురువారం ప్రకటలో తెలిపారు.ఈ వాక్ థాన్ ఉదయం 7:00 గంటలకు పట్టణం లోని రైతు బజార్ నుంచి ప్రారంభమై లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వరకు ఉంటుంద ని డా.రమేష్ తెలియజేశారు.విద్యార్థులు, యువత సామాన్య ప్రజల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, ఆరోగ్యవంత మైన మరియు డ్రగ్-రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఈ వాక్ థాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఆస్టర్ రమేష్ హాస్పి టల్స్, ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్(ఈగల్) సహకారంతో 'నో టు డ్రగ్స్' వాక్ థాన్ ను నిర్వహించనుందని వెల్లడించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్.లకిరెడ్డి హనిమిరెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్. వెంకటరామిరెడ్డి, మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ పాల్గొంటారని తెలిపారు.ఈ వాక్ థాన్ కార్యక్రమంలో స్థానిక విద్యాసంస్థలు, వాకర్స్ క్లబ్ లు, సామాజిక సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నాయని, ప్రజలంతా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని 'నోటు డ్రగ్స్' అనే సందేశాన్ని సమాజమం తటా వ్యాప్తి చేయాలని డాక్టర్. పోతినేని రమేష్ బాబు కోరారు.

## ఫైవ్ డే బ్యాంకింగ్ కోసం ధర్నా




**నందిగామ,జనవరి 22 (వార్తాప్రభ) :** భారతదేశంలోని అన్ని బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అన్ని బ్యాంకుల సిబ్బంది గురువారం స్థానిక గాంధీ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ జోనల్ సెక్రెటరీ జి రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని బ్యాంకుల అధికారులు మరియు సిబ్బంది కలిసి 5 డే బ్యాంకింగ్ అనగా వారంలో ఐదు రోజులు మాత్రమే పని దినాలుగా చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాలు డిమాండ్ ఎన్నో రోజులుగా చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఐదు రోజుల పని దినాలను వెంటనే అమలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఎన్.సి.సి.వల్ల విద్యార్థులలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి - ప్రిన్సిపల్ ఎస్ ఆదిశేష శర్మ







**విజయవాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** విజయవాడలో ని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నం.1, విజయవాడలో 8 ఆంధ్రా నావల్ యూనిట్ ఎన్.సి.సి. విజయవాడ ఆధ్వర్యంలో ఎన్.సి.సి.నావల్ క్యాడెట్లకు (నేవి) 'ఎ' సర్టిఫికెట్ ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్.సి సి. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన మొత్తం 17 మంది నావల్ క్యాడెట్లకు 'ఎ' సర్టిఫికెట్లు ప్రదానం చేయబడాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. ఆదిశేష శర్మ అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ ఎన్.సి.సి. ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి మరియు బాధ్యతాభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ యూనిట్కు కమాండింగ్ ఆఫీసర్గా సుజీత్ కుమార్ సేవలందిస్తుండగా, పాఠశాల ఎన్.సి.సి.నావల్ (నేవీ) విభాగానికి చెందిన ఏఎన్ఓ ప్రసన్న కుమార్ శిక్షణ అందిస్తున్నారు. క్యాడెట్ల కృషిని ఆయన అభినందించారు. 'ఎ' సర్టిఫికెట్లు బానవత్ నందిని, దుర్గ ఎస్. ప్రసాంత్, పులిమేళ అంజనా, చి. పద్మాకర్, ఎ. ఫణి కుమార్, బి. శ్రీ వర్ధన్, చి. నవనీత్ కుమార్, జి. రేవంత్ అలెక్స్, జె. అభిషేక్, జె. బాలాదిత్య, ఎం. భర్గవ్ రాము, ఎన్. సజన్ రాజ్, షేక్ అర్షద్, వి. నిఖిల్, వినీత్ కడియాన్, చి. పద్మాకాంత్ క్యాడెట్లు అందుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచి, భవిష్యత్తులో దేశ సేవలో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామివారి కళ్యాణ సంబరాలకు సర్వం సిద్ధం

### -పద్మశాలియ సేవ సంఘం అధ్యక్షులు గుడ్డల రాంబాబు



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పద్మశాలి వీధి నందు 25వ తేదీన వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో జరగనున్న శ్రీ భద్రావతి సమేత భావనా రుషి స్వామివార్ల కళ్యాణ మహోత్సవ ఉత్సవ కార్యక్రమ సంబరాలకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు గుడ్డల రాంబాబు మీడియా సమావేశంలో తెలియజేశారు. స్వస్తిశ్రీ చంద్రమనేనా శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘ శుద్ధ సప్తమి అనగా 25 తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు అశ్విని నక్షత్ర యుక్త సింహ లగ్న పుష్కరాంశశీ నందు బృగు వంశ సంజాతులు మృఖండ మహర్షి పౌత్రుడు శ్రీ మార్కండేయ మహా ఋషి పుత్రుడు శ్రీ భావన ఋషి స్వామికిని శ్రీ ఛాయా సూర్య భగవానుల వారి పుత్రిక రత్నం శ్రీ బద్రావతి దేవికిని విస్సన్నపేట గ్రామంలో పద్మశాలియ సంఘ భవనం నందు కళ్యాణ ఉత్సవ మహోత్సవ సంబరాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు త్వరణపు ఆకు అలంకరణ ఉదయం 8 గంటలకు పసుపు కొట్టుట ఉదయం 9 గంటలకు స్వామివారిని అమ్మవారిని పెండ్లికొడుకు, పెళ్లికూతురు చేయుట, 9 గంటల 20 నిమిషాలకు అఖండ దీపారాధన మధ్యాహ్నం రెండు గంటలకు హోమ కార్యక్రమం, రాత్రి 8:35 నిమిషాలకు స్వామివారి కళ్యాణం జరుగునని తెలిపారు. రాత్రి 10 గంటల 30 నిమిషాలకు స్వామివారి ఊరేగింపు మహోత్సవశీ, 26వ తేదీ ఉదయం పది గంటలకు స్వామివారి పూలు ప్రసాదం అందజేత, స్వామివారికి అమ్మవారికి సారే సమర్పణ భక్తుల చేత అందించబడుతుందన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు అన్న ప్రసాద వితరణ షడ్రుచులతో జరుగుతుందన్నారు. రాత్రి 8 గంటల 30 నిమిషాలకు పవళింపు సేవ,27వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి మహా ప్రసాదం పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షుడు తెలియజేశారు. యావత్ పద్మశాలియ కుల బంధువులందరూ ఈ దివ్య సుభ కార్యక్రమ సంబరాలను మరపురానే మరువలేని మధురమైన మహోన్నత ఘట్టాన్ని వీక్షించేందుకు పాత్రులు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## నారా లోకేష్ పుట్టినరోజుకు విద్యార్థులకు అడ్వాన్స్ గిఫ్ట్

### -మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రవాస ఆంధ్రుడు కలగర లక్ష్మీపురం నివాసి తిరువూరు నియోజవర్గ టిడిపి లీడర్ వల్లభనేని గిరిబాబు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా అడ్వాన్స్ గిఫ్ట్ ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు చేతుల మీదుగా 300 కేజీల శనగలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు మాట్లాడుతూ శనగలు స్నాక్స్ అనుకుంటే పొరపాటేనని రోజు కు గుప్పెడు తినటం వలన కొలెస్ట్రాల్ రక్తహీనత తగ్గటమే కాకుండా మరెన్నో లాభాలు ఉన్నాయన్నారు. శనగలు అనగానే గుగ్గిళ్ళు సాయం త్రం స్నాక్స్ వేయించుకొని తినటం ఇలాంటివే చాలామందికి గుర్తొస్తా యని వీటిని స్నాక్స్ లానే కాకుండా వీటిలోనే పోషకాలు తెలిస్తే మెయి న్ ఫుడ్ గా ప్రతి ఒక్కరు మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు ఒకటి కాదు రెండు కాదు ఎన్నో గొప్ప గుణాలు వీటిలో ఉన్నాయన్నారు ఇవి ఎంత రుచిగా ఉంటాయో అన్ని హెల్త్ బెనిఫిట్స్ మనకు అందిస్తాయని ఆయన చెప్పారు. ప్రోటీన్ ఫైబర్ విటమిన్లు మెగ్నీషియం ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆరోగ్యకరమైన పప్పు ధాశీన్య ఇది అని కొలెస్ట్రాల్ తగ్గించడంతోపాటు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయని బరువు తగ్గటంలో సహాయపడుతుందని జీర్ణక్రియను మెరుగుపరుస్తాయని మెదడు ఆరోగ్యానికి మంచిదని రక్తహీనతను నివారించడం జరుగుతుందన్నారు. పొట్టు తీయకుండా శనగలు తినటం వలన మరింత ఆరోగ్యాన్ని మనం పొందవచ్చు అని ఆయన చెప్పారు. ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు నేటి బాలలే రేపటి పౌరులుగా ఉన్నత శిఖరాలను అందుకునే లక్ష్యంగా సంపూర్ణ ఆరోగ్యానికి పరమపద సోపానం వంటిదైన శనగలను ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఆహారంగా తీసుకునేందుకు లోకేష్ బాబు పుట్టినరోజు సంబరాలలో భాగంగా అన్ని పాఠశాలలకు అందించడం జరిగిందని చెప్పారు. అందరి తరఫున మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్ఆర్ఐ గిరిబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు, మండల విద్యాశాఖ అధికారి శంకరరావు,హెచ్ఎం రంగా శోభారాణి,పుట్రెల హైస్కూల్ హెచ్ఎం ఎం ప్రభాకర్ రెడ్డి, పిడి రమేష్ లకు 300 కేజీల శనగల ప్యాకెట్లను గరిమెళ్ళ భాస్కరరావు, వల్లభనేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కె రాజా, విస్సన్నపేట సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్, వేగి నవీన్ తదితరుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి-పిఏసిఎస్ చైర్మన్ ఎం వి రోశాలు

- చంద్రగూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ మోర్ల



**మైలవరం(చంద్రగూడెం),జనవరి 22 (వార్తాప్రభ) :** ఉచిత వైద్య శిబిరాల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మైలవరం మండలంలోని చంద్రగూడెం పిఏసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు అన్నారు. సొసైటీ ఆవరణలో నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకలరమేష్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోర్ల వెంకట రోశాలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ మనకు కళ్ళు చాలా ముఖ్యమైనవని,అవి మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చూడటానికి, సమాచారాన్ని గ్రహించడానికి సహాయపడతా యన్నారు.అందుకే కళ్ళను సంరక్షించుకోవడం చాలా అవసరం అన్నారు.కంటి సమ-స్యలతో బాధపడుతున్న వారు కంటి పరీక్షలు చేయించు కుని 50 శాతం రాయితీ తో కళ్ళజోళ్ళు తీసుకున్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశం

- డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణకై దరఖాస్తులు ఆహ్వానం

**మైలవరం,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు నెలలపాటు ఉచితంగా అందించే డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో చేరేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.మైలవరం పట్టణంలోని డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఌూూాణజ)నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తోం దని తెలిపారు.మైలవరం పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదోతరగతి, ఇంటర్మీడియట్ (10ంౖ2), డిగ్రీ ఆపైన అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రత్యేకంగా డొమెస్టిక్ బయోమెట్రిక్ డేటా ఆపరేటర్ (ఐశీఎవర్అఎ దీఅశీఎవ్తీఅఎ ఇఘు రాజూవతీఫ్శీతీ) కోర్సులో రెండు నెలలు పాటు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని తెలియ జేశారు.26 జనవరి 2026 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కోర్సుకు ఎంపికైన విద్యార్థులకు డేటా ఎంట్రీ కోర్సులలో ప్రత్యేక శిక్షణ సౌకర్యం కల్పిస్తామని జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రంగారావు తెలియజేశారు.శిక్షణ అనంతరం ప్రాముఖ్యత సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు.ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పదో తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు, ఇమెయిల్ ఐడి, మొబైల్ నెంబర్ తో మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉదయం 10 గంటల నుంచి సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు 8247766718 , 9502757755 నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## రక్తదాన శిబిరానికి రంగం సిద్ధం

- మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాల య ప్రాంగణంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు జన్మదినోత్సవ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు మీడియా సమావేశంలో తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## టిడిపి సీనియర్ లీడర్ నాదెండ్ల సత్యం (సత్యనారాయణ) ఇక లేరు



**విస్సన్నపేట,జనవరి 22 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావం నుండి రేయనకా పగలనకా ప్రతి విజయంలోను ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాదెండ్ల నాగమణికి వెన్నంటి ఉన్న ఆమె భర్త నాదెండ్ల సత్యనారాయణ శివ ఐక్యం చెందడంతో టిడిపిలో విషాదం నెలకొన్నది. కులమత రాజకీయాలక తీతంగా పలువురు ఆయన పార్థివ దేహానికి పూలదండలతో నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకొని మైలవరం మండల పరిధిలోని చంద్రగూడెం గ్రామంలో మసీదు వద్ద గురువారం గ్రామస్తులతో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని పుల్లూరు సెక్టార్ సూపర్వైజర్ ఎ.శ్రీలక్ష్మి. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉషశ్రీ, నాగేశ్వరమ్మ, పద్మావతి

-మైలవరం,జనవరి 22 (వార్తాప్రభ) :

## శ్రీ వేణుతల కాటమరాజు, గంగాభవాని దేవస్థాన అభివృద్ధే ధ్యేయం..

- దేవాలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరీక్షన్ బాబు సహకారం భక్తులకు స్ఫూర్తిదాయకం.
- 2026, మార్చి 18 వచ్చే తిరుణాళ్లను భారీ ఎత్తున విజయవంతం చేద్దాం
- కమిటీ నాయకులు గుమ్మా గంగరాజు యాదవ్, పి ఎల్ పి యాదవ్



**మార్కాపురం,జనవరి 22 (వార్తాప్రభ) :** మార్కాపురం జిల్లా అఖిలభారత యాదవ మహా సంఘం కార్యాలయంలో శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ సమావేశం అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ అధ్యక్షతన ఇటీవల జరిగింది. దేవస్థాన అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలని కమిటీ తీర్మానించుకోవడం జరిగింది. కాటమరాజు దేవాలయంలో స్వామివారికి వెండి తోటి తొడుగు గతంలో భక్తులు ఇచ్చినటువంటి వెండి వస్తువులను కరిగించి చేయించామని అధ్యక్షులు తెలిపారు. అదేవిధంగా అటు పిమ్మట నుండి వచ్చినటు వంటి 46 వెండి గొడుగులు చిన్నవి, పెద్దవి రెండు, వెండి గంటలు, ఐదు వెండి కండ్లు, రెండు వెండి మీసములు, చిన్న నాగాభరణములు వెండివి రెండు, మరికొన్ని చిన్న చిన్న వస్తువులు అన్నిటిని కూడా కరిగించి గంగమ్మ తల్లికి వెండి తొడుగు అలంకారంగా చేయించాలని కమిటీ సమావేశంలో తీర్మానించి నట్లు ఆయన తెలియజేశారు. భక్తులు అనేకమంది తిరుణాల సమయంలో మరియు మిగతా సమయాల్లో స్వామివార్లకు సమర్పించాలనుకున్న టువంటి ఎటువంటి నగదు రూపేనా కానీ వస్తురూపేనా కానీ కమిటీ వారికి ఇచ్చి తగిన రసీదు పొందవలసినదిగా ఈ సందర్భంగా గుమ్మా గంగరాజు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆదివారం కమిటీ సభ్యులు విధిగా కాటంరాజు ఆలయ సందర్శనకు వెళ్లాలని, అక్కడ బలులు ఇస్తున్నటువంటి విధానంలో పరమతల వారు రాకుండా తగువిధంగా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ అధికారులకు కూడా సమాచారం ఇస్తున్నామని కావున ఇతర మతస్తులు ఎవరు కూడా స్వామి వారి దగ్గర మొక్కులు చెల్లించే విషయంలో హిందూ ధర్మం ప్రకారమే ముందుకు నడవాలని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. అనేకమంది భక్తులు తమలో కొంత మంది లేదా తమరి ఆహ్వానాన్ని మన్నించి కాటంరాజు ఆలయానికి వచ్చినటువంటి బంధుమిత్రులు పరమతానికి సంబంధించిన విధంగా వంటలు చేస్తేనే తాము భోంచేస్తామంటున్న కారణంగా ఆచార వ్యవహారాలకు భిన్నంగా పరమతల ఆచారాలను ఇక్కడ ప్రవేశపెట్టడా న్ని తాము పోలీసు శాఖకు కూడా సమాచారం ఇచ్చామని ఆయన తెలియజేశారు. కావున మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చేటువంటి యాదవులు భక్తులు అందరూ కూడా ఆలయ ఆచార వ్యవహారాల ప్రకారంగా హిందూ మత సాంప్రదాయ ప్రకారంగా కమిటీ వారితో సహకరించవలసిందిగా ఆయన మనవి చేశారు. 2026 మార్చి నెలలో 18 వ తేదీన జరగనున్నటువంటి శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం యొక్క భారీ తిరునాళ్లకు వచ్చేటువంటి భక్తులందరి సౌకర్యార్థం అవసరమైనటువంటి ఏర్పాట్లు అన్నిటిని చేయాలని ఈ సమావేశంలో తీర్మానించడం అయినది. ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరు ఎరిక్షన్ బాబు సహాయంతో ఆలయం వద్ద ఏర్పాటు చేయదలచినటువంటి అనేక వసతులను కూడా తిరుణాల నాటికి సాధించుకోవడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. వారు ఇచ్చిన మాట ప్రకారం గా ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోరుకు శాంక్షన్ తీసుకుని వచ్చి వారే బోరును పూజాదికాలు నిర్వహించి ప్రారంభించారని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. చరిత్రలో ఇంతవరకు ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా ఎరిక్సన్ బాబు 2025 తిరుణాల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారంగా సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో 30 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి,దీపాలను వెలిగించారని, అదే స్ఫూర్తితో గ్రామీణ నీటిపారుదల శాఖ వారిచే ఓవర్ హెడ్ ట్యాంక్ విత్ పవర్ బోర్ద్ ను నిర్మించే ఉద్దేశంతో ప్రస్తుతం ఉన్నటువంటి కలెక్టర్ తో చర్చించి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని త్వరలో ఆ పనులు కూడా శంకుస్థాపన చేస్తారని తెలియజేశారన్నారు. అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, భక్తుల యొక్క సంపూర్ణ సహకారాలతో గత సంవత్సరం పోలీసు వారి అనుమతితో మార్కాపురం డిఎస్పి ఉప్పుటూరి నాగరాజు యాదవ్ పర్యవేక్షణలో ఎన్నడూ లేని విధంగా మూడు ఎలక్ట్రికల్ ప్రభలు ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా తాను సొంతంగా ఒక ఎలక్ట్రికల్ ప్రభలు ఏర్పాటు చేయనున్నట్టు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ప్రకటించి ఉన్నారని, ఇంకా ఆసక్తి కలిగినటువంటి వారు కమిటీ వారికి తెలియపరచిన, తగిన ఏర్పాట్లను చేసేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు ఇరువురు తెలియజేశారు. వివిధ గ్రామాల ప్రజలు ఆచార వ్యవహారాలు ఉన్నటువంటి గ్రామస్తులు పూజారుల యొక్క సంపూర్ణ సహకారాలతో భక్తుల యొక్క ఆర్థిక, హార్థిక సహకారాలతో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నటువంటి శ్రీ కాటంరాజు గంగాభవాని దేవతల తిరుణాలను ఈ సంవత్సరం ఇంకా ఘనంగా నిర్వహించాలని అందరిని పత్రికాముఖంగా ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, సహాయ కార్యదర్శి నాగం వెంకటేష్ యాదవ్, కమిటీ సభ్యులు తాళ్ల అల్లూరి కుమార్ యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్, ఆలయ కమిటీ న్యాయ సలహాదారుడు పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## పార్లమెంటులో అమరావతి బిల్లు.. వైసీపీ వ్యూహమేంటి?

రాజధాని అమరావతిపై ప్రతిపక్షం వైసీపీ తుది నిర్ణయం తీసుకోవాల్సిన టైము వచ్చిందా? అనే చర్చ జరుగుతోంది. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ చట్టం చేస్తారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే పార్లమెంటులో వైసీపీ తన వైఖరి స్పష్టం చేయాల్సివస్తుందని అంటున్నారు. ఇప్పటివరకు రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అనేక వాదనలు వినిపించింది. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమరావతి నిర్మాణాలపై కనీసం శ్రద్ధ పెట్టలేదు. అదే సమయంలో మూడు రాజధానుల నినాదం తీసుకోవడం వల్ల రాజధానిగా అమరావతి ఉంటుందా? ఉండదా? అనే సందిగ్ధత ఏర్పడింది. ఇక ఎన్నికల తర్వాత కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి కేంద్రంగానే పాలన సాగుతోంది. అయితే తొలుత ఈ విషయంలో కాస్త సైలెంటుగా ఉన్న వైసీపీ ఇటీవల మళ్లీ కొత్త వాదనలు వినిపిస్తోంది.ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అంటూ చెప్పడమే కాకుండా, రాజ్యాంగంలో రాజధాని అన్న ప్రస్తావనే లేదని వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి కొత్త వాదన తెరపైకి తీసుకువచ్చారు. ఈ పరిస్థితుల్లో కేంద్రం అమరావతిపై చట్టం చేయనుండటంతో ఆ పార్టీ వైఖరి ఎలా ఉంటుందనేది ఆసక్తి రేపుతోంది. ఇప్పటివరకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లును వైసీపీ మద్దతు పలికింది. యథావిధిగా అమరావతి బిల్లును ఆమోదిస్తారా? లేక భిన్న వైఖరి ప్రదర్శిస్తారా? అన్నదే ఉత్కంఠ పుట్టిస్తోంది. రాజధాని అమరావతిపై 2019 నుంచి వైసీపీలో భిన్నమైన వైఖరి కనిపిస్తోందని అంటున్నారు. ఆ పార్టీలో ఏ ఒక్కరూ రాజధాని అమరావతికి సానుకూలం అంటూ ప్రకటన చేయలేదని అంటున్నారు. దీంతో కేంద్రం ప్రవేశపెట్టే బిల్లుపై వైసీపీ తీసుకోబోయే నిర్ణయం ఎలా ఉంటుందని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో ఆరు రోజుల్లో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో పార్టీ ఎలాంటి వైఖరి అనుసరించాలన్న విషయమై మాజీ సీఎం జగన్ తన పార్టీ ఎంపీలతో గురువారం చర్చించనున్నారు. ఇందులోనే అమరావతిపై పార్లమెంటులో ఎలా వ్యవహరించాలన్న విషయమై దిశానిర్దేశం చేస్తారని అంటున్నారు. అయితే అమరావతిపై తుది నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉండటం వల్ల ఆయన స్టాండ్ ఎలా ఉంటుంది? వ్యతిరేకించే సాహసం చేస్తారా? లేక మద్దతిస్తే ఏమని సమర్థించుకుంటారన్నది చర్చకు దారితీస్తోంది.2014లో రాష్ట్ర విభజన సమయంలో రాజధానిగా పదేళ్లపాటు హైదరాబాదును వాడుకోవాలని నాటి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. ఈ గడువు గత ఏడాది జూన్ 2తో ముగిసింది. అదే ఏడాది జూన్ 4న ఎన్నికల ఫలితాలు రావడం, వైసీపీ గద్దె దిగడం జరిగింది. ఇక ఆ తరువాత కూటమి ప్రభుత్వం అమరావతికి అనుకూలంగా అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇంతవరకు చట్టబద్ధత కల్పించలేకపోయింది. దీనిపై రాజధాని రైతులు సైతం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వానికి ఉపశమనం కలిగించేలా కేంద్రం చట్టం చేయడానికి రంగం సిద్ధం చేసిందని అంటున్నారు. ఈ పరిణామమే వైసీపీకి కలవరపాటుకు గురిచేస్తోంది. రాజధానిపై పార్లమెంటులో ఏ ప్రకటన చేసిన అది రికార్డు అయ్యే అవకాశం ఉంది. ఆ విషయం నుంచి వెనక్కి తగ్గే పరిస్థితి ఉండదని అంటున్నారు. దీంతో వైసీపీ వ్యూహం ఎలా ఉండబోతోందన్నదే సస్పెన్స్ గా ఉందని అంటున్నారు.

## దేవాలయ ప్రతిష్ట పారిశుద్ధ్య కార్మికుల చేతిలోనే ఉంది- ఈఓ శీనా నాయక్





**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ గురువారం ఇంద్రకీలాద్రిపై పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. మహా మండపం 6వ అంతస్తులో నిర్వహించిన ఈ విస్తృత స్థాయి సమావేశంలో ఆలయ పారిశుద్ధ్య కార్మికులు, సూపర్వైజర్లు మరియు సంబంధిత విభాగ అధికారులతో ఆయన ముఖాముఖి చర్చించారు. ఈ సమావేశంలో శీనా నాయక్ మాట్లాడిన ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి.

**పారిశుద్ధ్యం దేవాలయానికి వెన్నెముక** "అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుడు ఆలయ ప్రాంగణంలో అడుగుపెట్టినప్పుడు, అక్కడ కనిపించే పరిశుభ్రత అతనికి ఒక ప్రశాంతమైన అనుభూతిని ఇవ్వాలి. ఆలయ ప్రతిష్ట మరియు వైభవం మనం నిర్వహించే పారిశుద్ధ్యంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు" అని ఈఓ స్పష్టం చేశారు.

**సేవా దృక్పథంతో విధి నిర్వహణ** పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, "మీరు చేసేది కేవలం ఉద్యోగం లేదా కడగడం కాదు; అది అమ్మవారికి సమర్పించే పవిత్ర సేవ. భక్తులు భక్తిశ్రద్ధలతో నడిచే ఈ నేలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మీరు పుణ్యఫలాన్ని పొందుతారు. విధుల పట్ల పూర్తి బాధ్యతగా వ్యవహరించాలి" అని పిలుపునిచ్చారు.

**క్షేత్రస్థాయిలో కఠిన నిబంధనలు..జీరో గార్బేజ్ పాలసీ:** ఆలయ పరిసరాల్లో ఎక్కడా చెత్తాచెదారం నిల్వ ఉండకుండా 'కంటిన్యుయస్ క్లీనింగ్' పద్ధతిని అమలు చేయాలని ఆదేశించారు. క్యూ లైన్లు మరియు స్నానఘట్టాలు: భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే క్యూ లైన్లు, ప్రసాదం కౌంటర్లు మరియు స్నానఘట్టాల వద్ద ప్రత్యేక బృందాలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**పరికరాల వినియోగం:** ఆధునిక పారిశుద్ధ్య పరికరాలను వినియోగించుకోవాలని, రసాయనాల వాడకంలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు.

**కార్మికుల భద్రత మరియు సంక్షేమం**కార్మికుల ఆరోగ్యంపై కూడా ఈఓ ప్రత్యేక శ్రద్ధ చూపారు. విధుల్లో ఉన్నప్పుడు తప్పనిసరిగా యూనిఫాం, గ్లౌజులు, మాస్కులు ధరించాలని ఆదేశించారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారి సంక్షేమానికి దేవస్థానం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు.ఇంద్రకీలాద్రిని రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్రమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం. ఇందులో ప్రతి కార్మికుడి పాత్ర అత్యంత కీలకం" అని పేర్కొన్నారు.ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సి హెచ్ రంగారావు మాట్లాడుతూఆలయం లో పారిశుద్ధ్యం అనేది కేవలం పని మాత్రమే కాదని, అది అమ్మవారికి చేసే సేవగా భావించి అంకితభావంతో పనిచేయాలని కార్మికులను కోరారు.విధుల్లో సమయపాలన పాటించాలని, భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎన్. రమేష్ బాబు, పారిశుద్ధ్య విభాగం ఇన్?స్పెక్టర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొండపల్లి-విజయవాడ రైల్వే ట్రాక్ వెంబడి మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టండి..

- దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసి విజ్ఞప్తి చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్
- ఉపగ్రహ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ వినతి..




**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణ మిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్ వెంబడి మురుగునీరు, వర్షపు నీరు పేరుకుపోయే సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు , ఇతర నాయకులు అధికారులతో రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కొండపల్లి-విజయవాడ మధ్య కీలకమైన రైల్వే కారిడార్ వెంబడి శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ, క్రాస్ డ్రైనేజీ నిర్మాణాలు, ఛానెల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల వర్షాకాలంలోనే కాకుండా స్వల్ప వర్షపాతం సమయంలో కూడా నీరు నిలిచిపోతుందని తెలిపారు. దీని కారణంగా కొన్ని ప్రాంతాల్లో గట్టు కోతకు గురవడం, ట్రాక్ బలహీనపడటం, భద్రతా కారణాలతో రైళ్ల వేగం తగ్గించడం వల్ల కార్యాచరణ జాప్యాలు జరుగుతున్నాయని వివరించారు. అంతేకాకుండా ట్రాక్కు సమీపంలోని నివాసితులు, పరిశ్రమలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. కొండపల్లి పారిశ్రామిక ప్రాంతం నుంచి సరుకు రవాణా అధికంగా ఉండటం, ఈ లైన్ వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని, సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థను ప్రాధాన్యతపై చేపట్టాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి మొత్తం విస్తరణపై సాంకేతిక అంచనా నిర్వహించి, డ్రైనేజీ ఛానెల్‌లు, కల్వర్టులు, లింక్డ్ అవుట్‌ఫ్లో వ్యవస్థలతో కూడిన నెట్‌వర్క్‌ను రూపొందించి అమలు చేయాలని కోరారు. అవసరమైతే స్థానిక మున్సిపల్, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకుని తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించారు. అలాగే విజయవాడ రైల్వే స్టేషన్‌పై పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. బల్బ్ లైన్ల సమీప ప్రాంతాల్లో విస్తారమైన ఓపెన్ ల్యాండ్ అందుబాటులో ఉండటం, ప్రధాన రహదారులు, ఎయిర్‌వేస్‌లకు అనుసంధానం ఉండటం, భవిష్యత్తులో అమరావతి కొత్త రైల్వే లైన్‌కు దగ్గరగా ఉండటం వంటి అంశాలను వివరించారు. ఈ ప్రాంతంలో హాల్ట్ లేదా ఉపగ్రహ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తే అమరావతి, ఔటర్ రింగ్ రోడ్ల వంటి మౌలిక సదుపాయాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని, అలాగే విజయవాడ ప్రధాన రైల్వే స్టేషన్‌పై ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనలపై డీపీఆర్‌తో పాటు సాధ్యాసాధ్యాల నివేదిక సిద్ధం చేసి, సంబంధిత విభాగాలతో సంయుక్త తనిఖీ చేపట్టి, ప్రజా సౌలభ్యం, లాజిస్టిక్స్ రవాణాను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరగా జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సి.ఎ.వో. ఆర్.ఎస్.పి సందీప్ కుమార్ జైన్, డి.జి.ఎమ్ ఉదయనాథ్ కోట్ల, సెక్రటరీ జి.ఎమ్. మల్లాది శ్రీనివాసరావు, వడ్లమూడి జగన్ మోహన్ రావు, జాలిపర్తి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాదులు వేస్తున్న మంత్రి నారా లోకేష్ ..

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యువ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తూ, ప్రజాసేవను ధ్యేయంగా చేసుకుని ముందుకు సాగుతున్న మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివ?నాథ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగుతున్న నాయకత్వం నారా లోకేష్?దని ఎంపీ కేశినేని శివ?నాథ్ కొనియాడారు. పరిపాలనలో ఆధునిక దృక్పథం, యువత ఆశయాలకు అనుగుణమైన ఆలోచన విధానం, ప్రజలకు చేరువయ్యే రాజకీయ శైలి ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలను తీర్చిదిద్దటంలో విద్య,ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారు. విద్యా శాఖ మంత్రిగా నారాలోకేష్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు విద్యా వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రగతికి రథసారథిగా అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నార?ని కొనియాడారు.రాజకీయ నీతిజ్ఞుడు, అపర చాణుక్యుడు. సీఎం చంద్రబాబు నాయుడు తనయుడిగా కాకుండా తనదైన శైలిలో దూసుకువెళుతున్నారంటూ కొనియాడారు. గెలుపు సాధించే విషయంలో ఎంతో పట్టుదలగా కృషి చేసి అందుకోవటం ద్వారా యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారుయువతను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దే దిశగా ఆయన చేస్తున్న ప్రయత్నాలు ప్రశంసనీయమని, భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్?కు బలమైన పునాదులు వేస్తున్న నాయకుడిగా నారా లోకేష్ ఎదుగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నారా లోకేష్?కు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని మైలురాళ్లు అధిగమించాలని, రాష్ట్రాభివృద్ధికి మరింత బలమైన నాయకత్వాన్ని అందించాలని కోరుకుంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆటో బోల్తా.. ఐదుగురు మహిళా కూలీలకు గాయాలు



**ఇబ్రహీంపట్నం, జనవరి 22 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆటో బోల్తా పడి ఐదుగురు మహిళా కూలీలు గాయపడ్డారు. ఈ సంఘటన మండల పరిధిలోని కేతనకొండ - కొటికలపూడి రోడ్డులో గురువారం జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం కేతనకొండ గ్రామానికి చెందిన మహిళా కూలీలు కొటికలపూడి గ్రామంలో వ్యవసాయ పనుల నిమిత్తం ఆటోలో బయలుదేరారు. మార్గమధ్యలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కేతనకొండ గ్రామానికి చెందిన సయ్యద్ మస్తాన్ బీ (55) తలకు తీవ్ర గాయమైంది. రామ్జహనన్ బీ (64), పగడాల సువర్ణ (65), పత్రి సరోజిని (50), నూర్జహాన్ (60) స్వల్పంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇం.మీ. హై స్కూల్ లో భగవద్గీత శ్లోకాల పోటీలు



**గుడ్లవల్లేరు:జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక ఎ.ఎ.ఎన్.ఎమ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ గుడ్లవల్లేరు ఇం.మీ. హై స్కూల్ లో భగవద్గీత శ్లోకాల పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా విచ్చేసిన రిటైర్డ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ద్రోణా వర్జుల ముక్తేశ్వర్ గారు విద్యార్థుల్లో భారతం, భాగవతం, రామాయణం ఎంతో క్షుణ్ణంగా నేర్చుకుని మంచి జ్ఞానాన్ని సంపాదించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మెమొంటో, సర్టిఫికెట్ బహుకరించారు. అలాగే రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ బాపట్ల నాగేశ్వరరావు మరియు పద్మశ్రీ ఘంటసాల స్మారక సంగీత కళా పీఠ అధ్యక్షులు కాటూరి వెంకట మురళీకృష్ణ, అలాగే పాఠశాల ప్రిన్సిపల్ కుంజుమన్, డైరెక్టర్ ఎన్ శ్రీనివాసమూర్తి, మరియు ఇతర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముమ్మాటికీ నిజము




జీవితంలో కలసిన
వెన్నంటే నడిచిన
ప్రతి ఒక్కరూ పాఠము
నేర్పుతారు వాస్తవము
మితిమీరిన కోరికలు
దుఖానికి కారణము
దారిద్ర్యముకు మూలము
ఆవహించిన బద్ధకము
జగతిలో నడుస్తున్నది
చూడంగా స్వార్థము
ఎక్కువైతే మాత్రము
వాటిల్లును ప్రమాదము
ఎవని కడుపు వానిని
పని చేయిస్తున్నది
ఇది ముమ్మాటికీ నిజము
కళ్లేదుట జరుగునది

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు,సెల్:9966414580

## శ్రీ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మ ఆలయ శాశ్వత అన్నదాన పథకానికి పోరంకి గ్రామానికి చెందిన దోనేపూడి దుర్గాప్రసాదు,కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ విరాళానికి సంబంధించిన చెక్కును వారు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి (ఏ ఈ ఓ) కి స్వయంగా అందజేశారు. ఆలయ అధికారులు ధాతకి అమ్మవారి చిత్రపటాన్ని,ప్రసాదాలు అందించారు.

## 51 డివిజన్లోని అన్నపూర్ణాదేవి మున్సిపల్ హైస్కూల్లో పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత




**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 51 వ,డివిజన్ లో ఉన్న అన్నపూర్ణ దేవి ఉన్నత పాఠశాలలో గురువారం కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా స్ఫూర్తి అనే పేరుతో స్టడీ మెటీరియల్ అందించారు. ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ మారుపిల్ల రాజేష్ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి అన్నపూర్ణాదేవి స్కూలుకు తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అలాగే ఈ పరీక్షల సమయంలో ప్రత్యేక దృష్టితో ఎటువంటి ఆలోచనలు భయాలు పెట్టుకోకుండా చదువు మీద దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం వీర వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు నాగ రామారావు, సోమసుందరరావు , రంగారావు,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమమైన స్థానం నిలుపుకోవాలి





**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమమైన స్థానం నిలుపుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో ని నూతన భవనంలోని ప్రజా ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2024- 25 లో విజయవాడకు సూపర్ స్వచ్ లీగ్ సిటీ పురస్కారం అందుకోవటం గర్వకారణం అని దానికి ముఖ్య కారణం సిబ్బంది చేసిన శ్రమ అని అభినందించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో కూడా విజయవాడ ను ఉత్తమమైన స్థానం మనం నిలుపుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టూల్ కిట్ ని వివరించారు. దాని కనుగుణంగా పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, విజయవాడ ను ఉత్తమమైన స్థానంలో నిలిపేందుకు నిరంతర కృషి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాల నాయక్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ



**చేజర్ల జనవరి 22 (వార్తాప్రభ)** మండలంలోని వావిలేరు మరియు కాకివాయి గ్రామాలలో పశు సంవర్ధక శాఖ తరపున ఉచిత పశు ఆరోగ్య శిబిరములు నిర్వహణ జరిగింది.కాకివాయి గ్రామము నందు ప్రాంతీయ పశువైద్యశాల కలువాయి డా.గురుజయంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వావిలేరు పశువైద్య శిబిరంలో వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు అధ్యక్షతన పశువులు గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డా.పి.రాజేష్ సిబ్బంది సజ్జద్ అహ్మద్ శ్రీకాంత్ మల్లికార్జున వెంకటేష్ పాడిరైతులు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణకు ఎలక్ట్రికల్ సైకిళ్ళు- జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో వాయు కాలుష్యం ధ్వని కాలుష్యం నివారణకు పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ సైకిళ్లు ఎంతగానో తోడ్పడతాయని, ఈనెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిచే వర్చువల్ గా ప్రారంభించే ఏర్పాట్లను వెంటనే చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ప్రకృతిలో రాను రాను వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యము అధికమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పర్యావరణం కలుషితమై మానవుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతోందన్నారు.దీన్ని నివారించడం కోసం ప్రతి శనివారము కలెక్టరేట్లోపలికి సైకిళ్లపైన గాని లేదా కాలినడకన గాని రావాలని జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులకు సూచించడం జరిగిందన్నారు. ఈనెల 31వ తేదీన కుప్పంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలక్ట్రిక్ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున లాంచనంగా ప్రారంభిస్తున్నారన్నారు. . ఇందులో భాగంగా జిల్లాలో కూడా తొలి దశలో 500 ఎలక్ట్రిక్ సైకిల్ ల పంపిణీకి ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించే ఏర్పాట్లు ముమ్మరంగా



చేయాలన్నారు. ఇందుకోసం ఈనెల 27వ తేదీ నాటికి ఎలక్ట్రిక్ సైకిల్లు జిల్లాకు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కో ఎలక్ట్రిక్ సైకిల్ విలువ 23,999 రూపాయలు అవుతుందని, 24 నెలల పాటు ఈఎంఐ ద్వారా కూడా చెల్లించవచ్చని, అవసరమైనప్పుడు బ్యాటరీ చార్జి చేసుకోవచ్చని, ఈ సైకిల్ తొక్కడం ఎంతో సులభమని, ఈ సైకిల్ వాడటం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించిన వారమవుతామన్నారు. జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ-- సైకిల్ కొనుగోలుకు ముందుకు రావాలన్నారు. మండలాల వారీగా ఎలక్ట్రిక్ సైకిళ్ల కొనుగోలు చేయనున్న వారి జాబితాను సిద్ధం చేసి ఈ- సైకిళ్ళు సరఫరా చేసే ఈ మోటోరాడ్ కంపెనీకి అందజేయాలన్నారు. రెండు డెమో సైకిల్లను కూడా జిల్లా కేంద్రంలో వెంటనే అందుబాటులో ఉంచాలని కలెక్టర్ కంపెనీ నిర్వాహకులకు సూచించారు. అంతేకాకుండా ఎలక్ట్రిక్ సైకిళు ్ళ విడిభాగాలను కలుపుట, వాడకంపై కొంతమంది యువతీ యువకులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం ఉత్సాహం ఉన్న యువతను ఎంపిక చేయాలని కలెక్టర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి నరేష్కు సూచించారు. ఈ సమావేశంలో డిఆర? చంద్రశేఖర్ చంద్రశేఖర రావు రావు డి ఆర్ డి ఎ పి డి హరిహరనాథ్ ఈ మోటోరాడ్,పూణే కంపెనీ వ్యవస్థాపకులు కపిల్ మాండలిక్, దక్షిణ ప్రాంత ప్రతినిధి దర్శన్ పాల్గొన్నారు.

## ఈ నెల 27 నుంచి టాలీ కోర్సులో ఉచిత శిక్షణ

**గన్నవరం, జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఈనెల 27 నుంచి అకౌంటింగ్ టాలీ కోర్సులో ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్లు కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ ఇన్చార్జి జి.అంకమ్మారావు తెలిపారు. బీకామ్/ఎంకామ్/బీబీఏ/ఎంబీఏ చదివి 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు యువతీ యువకులు ఈ కోర్సు నేర్చుకునేందుకు అర్హులన్నారు. కోర్సు కాలవ్యవధి రెండు నెలలు ఉంటుందని, శిక్షణ పొందే అభ్యర్థులకు శిక్షణ, భోజన, వసతి సదుపాయా లు పూర్తిగా ఉచితమన్నారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు నూరుశాతం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ఇ-మెటీరియల్, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఆసక్తి గల యువత ఈనెల 25లోపు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ తదితర జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్పోర్ట్సైజ్ ఫోటో లతో నేరుగా కార్యాలయానికి విచ్చేసి దరఖాస్తు చేసుకోవాల న్నారు. వివరాలకు 9100033552, 9346607845 నెంబర్లలో సంప్రదించాలని అంకమ్మారావు సూచించారు.

## భాషా నైపుణ్యాలతో ఉత్తమ అవకాశాలు



**విజయవాడ పశ్చిమ జనవరి 22:(వార్తా ప్రభ ప్రతినిధి)** సరైన ఉచ్చారణ వృత్తిపరమైన అవకాశాలను మెరుగుపరుస్తుందని, స్పష్టమైన ఉచ్చారణ ఇంటర్వ్యూలు, ప్రజెంటేషన్లు వంటి వృత్తిపర సందర్భాల్లో అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ ఆంగ్ల భాషావేత్త, సిద్ధార్థ అకాడమి ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్. నరేంద్ర అన్నారు. కె.బి.ఎన్ కళాశాల ఇంగ్లిషు విభాగం ఆధ్వర్యాన గురువారం 'సౌండ్ రైట్, స్పీక్ రైట్' అనే అంశం మీద కార్యశాల నిర్వహించారు. ప్రధానవక్తగా పాల్గొన్న నరేంద్ర మాట్లాడుతూ ఉచ్చారణలో భాషా సౌందర్యం ఇమిడి ఉంటుందన్నారు. సరైన ఉచ్చారణ అవగాహనను పెంపొందించి అపార్థాలను తగ్గిస్తుందని, ఉత్తమ ఉచ్చారణ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలు, భావాలను మరింత సమర్థవంతంగా వ్యక్తీకరించగలుగుతారన్నారు. అనేక ఉదాహరణల ద్వారా భాషలో ఉచ్చారణ ప్రాధాన్యతను ఆయన విశదీకరించారు. సరైన ఉచ్చారణ వినికిడి నైపుణ్యాలను మెరుగుపరచి, అర్థవంతమైన సంభాషణల్లో పాల్గొనే సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. స్వరాలు, వ్యంజన ధ్వనుల సాధన గురించి వివరణాత్మక ప్రసంగం చేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలతో పాటు భాషా నైపుణ్యాల్లో మంచి పట్టు ఉన్నప్పుడే విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందటం సాధ్యమవుతుందన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, విభాగాధిపతి శాంతి సేన, అధ్యాపకులు కె.రాధ, జి.కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి పై దాడి

- బార్ లో యువకుడిపై దాడి చేసిన హైదరాబాద్ చెందిన వ్యక్తులు
- దాడిలో తీవ్రంగా గాయపడి హాస్పటల్లో చికిత్స పొందుతున్న యువకుడు
- ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన దారుణం



**ఇబ్రహీంపట్నం, జనవరి 22(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామవాసి కుప్పాల వీరాంజనేయులు (నాని) పై ఇబ్రహీంపట్నంలోని ఒక బార్ లో హైదరాబాద్ కు చెందిన కొందరు వ్యక్తులు దారుణంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడి మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం కోమాలో ఉన్నట్టు తెలుస్తుంది. లభించిన వివరాల మేరకు ఈనెల 16వ తేదీన తుమ్మపాలెం గ్రామానికి చెందిన యువకులు ఇబ్రహీంపట్నంలోని ఒక బార్ లో మద్యం సేవిస్తున్నారు. హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యంలో మద్యం సేవించేందుకు తెలంగాణ వ్యక్తులు బార్ కు వచ్చారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చలరేగింది. గొడవ జరుగుతుండగా వీరాంజనేయులు (40) మధ్యలో వెళ్లి సర్ది చెప్పే ప్రయత్నం చేశాడు. దీంతో రెచ్చిపోయిన హైదరాబాద్ యువకులు వీరాంజనేయులు పై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మనుషుల మనే మాట మరిచిపోయి కూర మృగాల్లాగా యువకుడి పై దాడికి పాల్పడ్డారు. దాడిలో తీవ్ర గాయాలపై యువకుడు కోమా స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతనికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. సంఘటనపై ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేటు పనులకు నగర పాలక సంస్థ ప్రొక్లైన్(జెసిబి).

**మచిలీపట్నం జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం 14వ డివిజన్ లోని నగరపాలక సంస్థ సిబ్బందిపై తీవ్ర విమర్శలు వెల్లివెతుతున్నాయి. నగరపాలక సంస్థకు చెందిన ప్రోక్లేయర్ (జెసిబి) ను ప్రైవేటు పనులకు ఉపయోగించుకుంటున్న వైనం. ఇటీవల 14 డివిజన్, హిందూ కళాశాల ఎదురుగా నివాసం ఉంటున్న కూటమి పార్టీ జనసేన కు చెందిన నాయకుడు ఇంటిని రీ మోడలింగ్ చేస్తున్నారు. ఈ రీ మోడలింగ్ నిర్మాణం కు నగరపాలక సంస్థకు చెందిన ప్రొక్లైన్ (జెసిబి) ను ప్రైవేటు పనులకు ఉపయోగించడం పై నగరపాలక సంస్థ తీరు తీవ్ర విమర్శలకు గురవుతోంది. ఇంటి రీ మోడలింగ్ లో భాగంగా ఇంటి ఆవరణంలో బరంతు వేయటానికి మట్టిని రోడ్డుపై వేశారు. అయితే ఆ మట్టి ఇంటి ఆవరణంలో వేయడానికి ప్రైవేట్ ప్రొక్లైన్ వాహనానికి డబ్బులు చెల్లించాలి. అదే నగరపాలక సంస్థ కు చెందిన ప్రభుత్వ ప్రొక్లైన్ (జెసిబి) వాహనాన్ని ఉపయోగించుకుంటే ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని ఆ నాయకుడు ఆలోచించినట్లు అర్థమవుతోంది. రోడ్డుపై ఉన్న మట్టిని ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వ జెసిబి (ప్రొక్లైన్) యంత్ర వాహనంతో తన కాంపౌండ్ లో వేయించుకొని మిగతా మట్టిని గోడ పక్కన సర్దించారు. ప్రైవేటు పనులకు నగరపాలక సంస్థకు చెందిన ప్రొక్లైన్ ఉపయోగిస్తున్న చోద్యం చూస్తున్న అధికారులు. కూటమి లోని జనసేన పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో నగరపాలక సంస్థ అధికారులు



నగర పాలక సంస్థకు చెందిన ప్రొక్లైన్ ఏర్పాటుచేసి తమ పనిని చేయించినట్లు తెలుస్తోంది. అదే సాధారణ ప్రజలకు ఇలాంటి సౌకర్యం కల్పిస్తారా? అని కొంతమంది ప్రజలు నగరపాలక సంస్థ కమిషనర్ ను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నగరపాలక సంస్థకు చెందిన ప్రభుత్వ యంత్రాలను, వాహనాలను ప్రైవేటు కార్యకలాపాలకు వాడకుండా చూడాలని, ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే జగన్ పై అన్ని కోణాల్లో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ధ్వజం

- రాష్ట్రంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు చేస్తున్నాడు
- ఎన్నికలకు ఏడాదిన్నర ముందు పాదయాత్ర చేస్తానని జగన్ చెప్పడం హాస్యాస్పదం
- నియోజకవర్గ నేతలతో సమావేశాలకు జగన్ కు యేడాదిన్న కావాలంట
- ప్రజల కోసం కాకుండా కేవలం అధికార కాంక్షతోనే అడ్డగోలుగా జగన్ వ్యవహరిస్తున్నాడు
- పాదయాత్ర కాదు... మోకాళ్ళ యాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాలేడు
- జగన్మోహన్ రెడ్డి ఉంటే బటన్ నొక్కావాడని ఆయన కోటరీ మాత్రమే ప్రచారం చేస్తుంది
- జగన్ వంటి నాయకుడు మళ్ళీ రాకూడదని ప్రజలంతా చాలా బలంగా కోరుకున్నారు
- అందుకనే మొన్న ఎన్నికల్లో కేవలం 11 మందితో జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారు



**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్ని కోణాల్లో ధ్వజమెత్తారు.అమ్మ ఒడి పేరుతో ఇంట్లో కేవలం ఒక పిల్లోడికి మాత్రమే జగన్ డబ్బులు వేశాడుకూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు వేస్తున్నారుసూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసిన చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.ఆనాటి భారతంలో అభిమన్యుడికి పద్మవ్యూహం లోపలికి వెళ్ళటం తెలుసు ఛేదించడం తెలియదు ఈనాటి అభిమన్యుడు నారా లోకేష్ ... పద్మవ్యూహం ఛేధించడమే కాదు తిరిగి బయటికి రావటం కూడా తెలుసుఅందుకే నేడు లోకేషన్ చూసి చాలామంది వైసిపి నాయకులు భయపడుతున్నారని బుద్దా హేళన చేశారు.ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాలుగు సార్లు పని చేసి ప్రజలకు ఎంతో సేవ చేశారు.చంద్రబాబు తర్వాత ఆయన వారసుడు నారా లోకేష్ కే ప్రజలు పట్టం కడతారని భవిష్య వాణి వినిపించారు.చంద్రబాబు నాయుడు పడి లేచిన కెరటం ... ఎన్నిసార్లు ఓడినా తిరిగి ప్రజాక్షేత్రంలో గెలిచాడని ఇప్పుడు జగన్ పదే పదే పగటి కలలు కంటూ అధికారం కోసం అడ్డదారుల్లో ప్రయత్నిస్తున్నారురాష్ట్రంలో ఎక్కడ ఎటువంటి అరాచకాలు జరుగుతున్నాయో దమ్ముంటే చర్చకు జగన్మోహన్ రెడ్డి రావాలని సవాల్ విసిరారు. గత వైసిపి ప్రభుత్వం లో అరాచకాలు జరిగాయో దారుణాలు జరిగాయో మేం చూపిస్తాం కూటమి ప్రభుత్వంలో అటువంటి దారుణాలు ఎక్కడ జరిగాయో మీరు చూపించాలన్నారు.రోడ్లపైకి వచ్చి రౌడీ లాగా దాడులు చేస్తే అరెస్టులు చేయకూడదా? ఉచ్చ నీచాలు మరచి మాట్లాడిన వారిపై కేసులు పెడితే అరాచకమా .. జగన్ రెడ్డీ...నా తండ్రి సమకాలికుడు చంద్రబాబు అని ఈరోజు జగన్ వ్యాఖ్యానించడం స్వాగతిస్తున్నాం ఇదే సంస్కారం, బుద్ధి ముందు నుంచి ఉంటే జగన్మోహన్ రెడ్డి కి ఇంత ఘోర ఓటమి ఉండేదీ?కాదుజగన్ అధికారంలో ఉండగా కొడాలి నాని, ద్వారంపూడి వంటి వారు చంద్రబాబు నోరు పారేసుకుంటే నువ్వేం చేసావ్ జగన్వారిని నిరోధించాల్సిన జగన్ ముసి ముసిగా నవ్వుకుంటూ వాళ్లను ప్రోత్సహించారు.దేవత లాంటి భువనేశ్వరి ని మాటలు ఎప్పుడన్నారో ఆనాడే టిడిపికి ఓటు వేయాలని ప్రజల నిర్ణయించుకున్నారువాళ్లు నోరు పారేసుకున్న రోజే ఖండించి ఉంటే బాగుండేదని జగన్మోహన్ రెడ్డికి బుద్దా సలహా ఇచ్చారు.భువనేశ్వరి అమ్మ కూడా నా తల్లి వయసు లాంటిది చెప్పాల్సి ఉంది ఇప్పుడు మాత్రం చిలక పలుకులు పలుకుతున్న జగన్ కు ఆరోజు ఇటువంటి సంస్కారం ఎందుకు గుర్తు రాలేదు?ఇటీవల నీ సాక్షి పత్రికలు ఏం రాశారో చూసావా... ప్రభుత్వ భూమి అన్యాయంగా ఇచ్చారని అబద్ధ ప్రచారాలు చేసింది నువ్వు కాదా నువ్వు చెప్పిన పత్రికల్లో టిడిపి పై మాత్రమే అన్యాయంగా వార్తలు రాస్తారు .సాక్షి పుట్టినప్పటినుంచి వైసీపీ సర్పంచ్ నుంచి సిఎం వరకు చేసిన అక్రమాలు దారుణాలపై ఒక వార్త అయినా రాశారా ? అసెంబ్లీలో ప్రజా సమస్యల పరిష్కారం పై చర్చించాల్సిన జగన్ మీడియా సమావేశాలకే పరిమితమయ్యారని ఆరోపించారు. సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్ మీరు రావాలని కోరినా పట్టించుకోరా నీ పదిమంది ఎమ్మెల్యేలు తీసుకుని అసెంబ్లీలో అడుగు పెట్టు.మీ నియోజకవర్గాల అభివృద్ధి కోసం పని చెయ్ .ముఖ్యమంత్రి పదవి ఉంటేనే అసెంబ్లీకి వస్తావా ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో కాలు పెడతావా?జగన్ నువ్వు పాదయాత్ర కాదు కదా మోకాలు యాత్ర చేసినా ఎవరూ నమ్మరు కోట్లాదిమంది అభిమానులు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీచంద్రబాబును అన్యాయంగా జైల్లో పెడితే కార్యకర్తలు ప్రజలు నాయకులు స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చారుజైలు నుంచి బయటికి వస్తే రాజమండ్రి నుంచి విజయవాడ వెళ్ళడానికి 36 గంటల సమయం పట్టిందని గుర్తుంచుకో.....అది చంద్రబాబు స్థాయి సామర్థ్యం... ప్రజల్లో ఉన్న అభిమానం తెలుసుకో జగన్మోహన్ రెడ్డి........చంద్రబాబు ను అంతం చేస్తాం అన్నవారు చాలామంది ఇప్పుడు అంతమైపోయారు.ఇప్పటికీ చంద్రబాబు ప్రజల కోసం పనిచేస్తూనే ఉన్నారునారా లోకేష్ కలియుగ అభిమన్యుడు ఎటువంటి పద్మవ్యూహాన్నైనా ఛేదించి నిలబడతాడుచంద్రబాబు అనే వ్యక్తి మహాశక్తి ప్రజలకు మంచి పని చేస్తూనే ఉన్నాడు.కాబట్టి నిన్ను ప్రజలు గెలిపించాలని ఎప్పటికీ అనుకోరు జగన్....ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించు లేకపోతే ఈసారి ఎన్నికల్లో ఒక్క సీటుకే మీ వైసీపీ పరిమితం అవ్వటం ఖాయం....పార్టీ అడ్రస్ లేకుండా పోవడం ఖాయం జగన్

## దూరదర్శన్ లో జిల్లా స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్కు నోటిఫికేషన్ విడుదల

### ఆంధ్రప్రదేశ్ జిల్లాల కోసం డీడీ న్యూస్ స్ట్రింగర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధులు (స్ట్రింగర్లు) ఎంపానెల్మెంట్కు నోటిఫికేషన్ విడుదల చేసింది. అనుభవం కలిగిన వార్తా సేకరణ నిపుణుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్. ఎన్ .యు.ప్రాంతీయ వార్త విభాగం, డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపానెల్మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లాలోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు రూ. 1,180 ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడలోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఫిబ్రవరి 20, 2026 సాయంత్రం 5 గంటల వరకుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఎంపానెల్మెంట్కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు మరియు దరఖాస్తు విధానం వంటి సమాచారం క్రింది నోటిఫికేషన్లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలు పురోగతిని పరిశీలన చేస్తున్న ఎంపీడీవో



**పెనుగంచిప్రోలు, జనవరి 22( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం రోజున నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలు పురోగతిని పరిశీలించేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడీవో) జి శ్రీను క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్బయ్యగూడెం మరియు కొలికొల్ల గ్రామాలను సందర్శించి, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేల అమలును ప్రత్యక్షంగా పరిశీలించారు. సర్వే ప్రక్రియలో సచివాలయ సిబ్బంది చేపడుతున్న పనితీరును పరిశీలించి, సర్వేలు నాణ్యతతో పాటు శాతం వందకు వంద పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే అర్హులైన ప్రతి కుటుంబ వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి సానుభూతి పరులను పరామర్శించిన వైసిపి నేత తన్నీరు





**పెనుగంచిప్రోలు, జనవరి 22( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి సానుభూతిపరులను వై సి పి నేత తన్నీరు నాగేశ్వరరావు పరామర్శించారు.పాశం మల్లికార్జున రావు తల్లి లక్ష్మీ బాయమ్మ ఇటీవల కాలంలో మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను అదే విధంగా రెడ్డపొంగు వెంకటేశ్వర తండ్రి కుటుంబరావు అనారోగ్య కారణంగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారినీ మరియు దైద యశోద అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి నేత తన్నీరు నాగేశ్వరరావు వారిని పరామర్శించారు.వారి తో పాటు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు , జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, మండల రైతు విభాగ అధ్యక్షులు పిటికిటి కోటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కనకపూడి భాస్కరరావు, గింజుపల్లి శ్రీనివాసరావు, కోలా రామారావు, దోసపాటి ప్రసాద్, సోమవారపు నాగ బ్రహ్మం, జూపూడి కాంతారావు, కొమ్ముకూరి వెంకటరత్నం, దారెల్లి రాజు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వైభవంగా శ్రీ రాజశ్యామలాదేవి పూజా కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ, జనవరి 22, (వార్తా ప్రభ ప్రతినిధి):** శ్రీ రాజశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జై భవాని దీక్ష పీఠం వ్యవస్థాపకులు మద్ది మల్లికార్జునరావు గురు భవాని ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఇంద్రకీలాద్రిపై శ్రీ రాజశ్యామలాదేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్ది మల్లికార్జునరావు గురుభవాని మాట్లాడుతూ రాజశ్యామలాదేవి అమ్మవారికి పూజలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. ప్రధానంగా బుద్ధి, జ్ఞానం సమకూరుతాయని, అన్ని విధాలా జీవితం ఆనందదాయకంగా ఉంటుందని చెప్పారు. దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ అమ్మవారిని పూజించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మద్ది మోహిని రత్న లక్ష్మి కుమారి గురుమాత, వల్లంకొండ లక్ష్మి, కె. నాగమణి, విజయ, హిమబిందు, ఇంకా పలువురు జై భవాని దీక్ష మండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి శ్రీ వాసవి మాత దీక్షాపరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఎస్ ఐ అర్జున్ రాజును సన్మానించిన సీనియర్ టిడిపి నాయకులు ఎన్ఎస్ టీవీ ప్రసాద్




**విస్సన్నపేట జనవరి 22, (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక మండల సీనియర్ టిడిపి నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు(ఎన్ ఎస్ టి వి ప్రసాద్, కొర్లమండ) ఎస్.ఐ. అర్జున రాజును మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాతో సన్మానించారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన కొత్తపేట పోలీసులు

**తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు చేర్చిన వైనం**



**విజయవాడ పశ్చిమ జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తపేట పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తమదైన శైలిలో ఉపయోగించారు. దారితప్పిపోయిన బాలుడ్ని తల్లిదండ్రులు వద్దకు చేర్చారు. అన్నమనేడి దుర్గాదేవి, శివ దంపతులు ఆబోతుల వారి వీధి, వించి పేట, విజయవాడలో నివాసముంటున్నారు. వారికి 15 సంవత్సరాల క్రితం వివాహము కాగా ఒక పాప, ఒక బాబు సంతానం కలిగారు. భర్త ఎలక్ట్రిషన్ గా చేస్తున్నట్లు, భార్య బట్టల షాపులో పనిచేస్తున్నట్లు, ఆమె కుమారుడు కుషాల్ కుమార్ కంకిపాడు లో అమ్మమ్మ ఇంట్లో ఉంటూ 5 వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి పండుగకు కంకిపాడు నుండి పుట్టింటికి వచ్చి నట్లు, బుధవారం ఉదయం సుమారు 10 గంటలకు ఇంట్లోంచి ఆడుకోవడానికి బయటికి వెళ్లి తిరిగిరానట్లు, చుట్టుపక్కల వెతికిన కనిపించక పోగా, ఈ రోజు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో బాలుని తల్లి ఫిర్యాదు చేయగా, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కొండల రావు వారి సిబ్బందితో డ్రోన్ సహాయంతో ఫిర్యాది కుమారుడు కుషాల్ కుమార్ పొట్టి శ్రీరాములు కాలేజీ ప్రక్కన గల సందులో తిరుగుతున్నట్లు గుర్తించి, అతనిని పట్టుకొని, అతని తల్లికి అప్పగించారు. కాగా తనకుమారుడ్ని వెతికి తమకు అప్పగించిన సి ఐ కొండలరావు బాలుని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## అటెండర్లు కు జీతం పెంపుదల చేయాలి



**ఇబ్రహీంపట్నం, జనవరి 22(వార్తా ప్రభ ప్రతినిధి):**గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మండల కంప్యూటర్ సెంటర్స్ కో-ఆర్డినేటర్స్(అటెండర్స్) ల సమస్యలు పరిష్కారం కోరుతూ ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధి అధికారి కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి ఉపాధి హామీ పథకంలో మండల కంప్యూటర్ సెంటర్స్ కో-ఆర్డినేటర్స్ పనిచేస్తున్నవారు జిల్లా లో 16 మంది ఉన్నారు. వారిని వాడుకలో అటెండర్స్ అని కూడా పిలుస్తున్నారు. వీరు ఉపాధి హామీ పథకం అయినప్పటికీ ఎం.పి.డి.ఓ ఆఫీస్, ఉపాధి హామీ పథకం ఆఫీసుల్లో (రెండు ఆఫీసుల్లో) కూడా విధులు నిర్వహిస్తున్నాము. అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ మాకు నెలకు కేవలం రూ.6000/-లు మాత్రమే వేతనం ఇస్తున్నారు. పెరుగుతున్న కుటుంబ ఖర్చులు, పిల్లల విద్యా-వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి కుటుంబాలు గడవటం కష్టంగా ఉన్నది. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో నెలకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు పై అధికారులతో మాట్లాడి గుర్తింపు కార్డులు,జీతం పెంపుదల కోసం కృషి చేస్తామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన

## కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చెయ్యాలి.

**మిగిలి ఉన్న నిధులు జనవరి 31వ తేదీ లోగా వెచ్చించాలి, లేకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు సక్రమంగా మంజూరు కావు- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



**ఏలూరు, జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం కేంద్ర ప్రభుత్వ ద్వారా మంజూరు అయిన 30 స్కీములుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖలు వారీగా కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు, ఇప్పుడు వరకు చేసిన ఖర్చు, మిగిలి ఉన్న నిధులు అడిగి తెలుసుకుని అవి జనవరి 31వ తేదీ లోగా వెచ్చించి పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, మిగిలి ఉన్న నిధులకు సంబంధించి పనులను జనవరి 31వ తేదీ లోగా పూర్తి చెయ్యాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. మిగిలి ఉన్న నిధులకు సంబంధించి పనులు పూర్తి చేయలేకపోతే వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు సక్రమంగా మంజూరు కావని స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రజలకు నేరుగా లాభం చేకూర్చే కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏవి పెండింగులో ఉండకూడదని, ప్రతి శాఖ తమకు వచ్చిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించాలని అన్నారు. కేటాయించిన అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేసి, అభివృద్ధి పనులు ప్రజలకు వాడుకలోకి తేవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, ఉపాధి, గృహనిర్మాణం, తాగునీరు, విద్య, ఆరోగ్యం, ఐసిడియస్, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, తదితర శాఖలు సంబంధించిన పథకాలు అమలుపై అధికార్లు ప్రత్యేక దృష్టి సారించాలని, గడువు లోగా లక్ష్యాలు పూర్తిచెయ్యని అధికారులపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ యస్ ఇ జింక రమేష్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్ రెడ్డి, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె.అమృతం, ఆర్డబ్ల్యూఎస్ అధికారి జి.హరినాధ బాబు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్ష అభియాన్ ఎపిడి పంకజ్ కుమార్, ఐసిడి యస్ పిడి పి.శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి సి.హెచ్. సూర్య చక్రవేణి, వన్ స్టాఫ్ సెంటరు అడ్మినిస్ట్రేటరు సి.హెచ్.నిర్మల, మిగిలిన సంబంధిత అధికారులు వారివారి కార్యాలయం నుండి గూగుల్ మీట్ ద్వారా పాల్గొన్నారు

## కాజులూరు మండలంలో అభివృద్ధి శంకుస్థాపనల హోరు

**రూ.1.79 కోట్లతో 13 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి సుభాష్ శంకుస్థాపన**



**రామచంద్రపురం,జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాజులూరు మండలంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. పల్లె వెలుగు 2.0, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద మంజూరైన రూ.1.79 కోట్ల భారీ నిధులతో 13 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం శంకుస్థాపన చేసి, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో మరోసారి నిరూపించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గడచిన 19 నెలల కాలంలో రామచంద్రపురం నియోజవర్గంలో రూ. 200 కోట్లతో అభివృద్ధి చేశామని, రానున్న పుష్కరాలకు మరో 130 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి. పల్లెల్లో పటిష్టమైన రహదారులు ఉంటేనే రైతు, కార్మికుడు, సామాన్యుడు నేరుగా లాభపడతాడు అని అన్నారు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాజులూరు మండలంలోని తనుకువాడలో రెండు రోడ్డు పనులకు రూ. 43 లక్షలు, శలపాక గ్రామంలో రోడ్డుకు రూ.10.5 లక్షలు, గొల్లపాలెంలోని రెండు పనులకు రూ.22.50 లక్షలు, ఆర్య వటవంలో మూడు పనులకు రూ. 50.05 లక్షలు, పెనుమళ్ళ లో 2 పనులకు గానూ రూ. 22 లక్షలు, తనుమళ్ళ లో రోడ్డు కి రూ. 11 లక్షలు ఆండ్రంగిలో రెండు రోడ్డు పనులకు రూ. 20.50 లక్షలు మొత్తంగా ఒక కోటి 79 లక్షల 60 వేలుతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గంలోని అన్ని రోడ్డులను సుందరంగా తీర్చిదిద్దామని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిని తీసుకొస్తోంది అని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాల్లో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పడతాయని, రానున్న రోజుల్లో కాజులూరు మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి సుభాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) మండల ప్రజా పరిషత్ అధికారి జె. రాంబాబు, పంచాయతీ రాజ్ జె ఈ భవాని శంకర్, ఎనరజీఎస్ జేఈ రాజేంద్ర, ఆ డబ్బులు ఇస్ జేఈ స్వరూప, కూటమి పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, సెక్రటరీలు, ఎంపీటీసీలు, డిసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకై వార్తాప్రభ అనునిత్యం పోరాటం

### క్యాలెండర్ ఆవిష్కరణలో సీనియర్ లైన్మెన్ అల్లం శేషాద్రి



**చేజర్ల జనవరి 22 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో ఉన్న చేజర్ల విద్యుత్ శాఖ చేజర్ల సీనియర్ లైన్మెన్ అల్లం శేషాద్రి గురువారం వార్తాప్రభ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ చేజర్లలో వార్తాప్రభ వచ్చే కథనాలు ప్రజల సమస్యలు తీర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎంతో మంది విలేకరులుగా ఉన్నారు కానీ నీతి నిజాయితీతో ప్రజల సమస్యలపై పోరాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చేయడంలో ముందు వరుసలో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చేజర్ల మండలంలో మంచి కథనాలు రాస్తున్న వార్తప్రభ జర్నలిస్టును ఈ సందర్భంగా అభినందించడం జరిగినది.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన




**అనుమసముద్రంపేట జనవరి 22 (వార్తాప్రభ)** రోడ్డు భద్రత నియామాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ::ఎంవిఐ:: ఎం.రాములు పేర్కొన్నారు. ఆయన గురువారం 37 వ రహదారి భద్రత మ త్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ::జడ్పీహెచ్ఎస్:: లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన చరణ్ తేజ్ షహనాజ్ బాను గౌరీనాథ్ లకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం ఎంవిఐ రాములు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని విద్యార్థులందరూ రోడ్డు భద్రత నియామలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించి తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ద్విచక్ర వాహనాలలో వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కారులో ప్రయాణించేటప్పుడు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని, అలాగే ఆటోలలో వెళ్లేటప్పుడు ఎక్కువ మంది వెళ్లరాదని ట్రాక్టర్లలో వెనుకవైపు డోర్ తీసి ఉన్నపుడు అందులో ప్రయాణించరాదని ఆయన అన్నారు. ఎవరైనా వాహనదారులు నియమ నిబంధనలు పాటించనప్పుడు విద్యార్థులు వాళ్లకు తెలియపర చాలన్నారు. 18 సంవత్సరాలు దాటని పిల్లలు వాహనాలు నడపరాదని 18 సంవత్సరాలు నిండినాక లైసెన్స్ పొంది వాహనాలు నడపాలన్నారు. సిహెచ్ రాంబాబు ఎం.వి.ఐ స్క్వాడ్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాధులు సహజ మరణాలకన్నా ఎక్కువమంది ప్రమాదాలలో చనిపోతున్నారని ఈ ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల అవగాహన కల్పించుకొని వాహనాలు నడపాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వి.రుక్మిణి మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులు చెప్పినట్టు విద్యార్థులు అవగాహన చేసుకుని తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వాహనాలలో వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## "వికాస్ పాఠశాల"లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**నూజివీడు: జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన చాట్రాయి వికాస్ పాఠశాలలో నూజివీడు రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెకర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెకర్ లు, సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణం చేస్తున్న సమయంలో సిగ్నల్స్, జీబ్రా లైన్, ఇతర సూచిక బోర్డులు చూసుకుని ఎలా ప్రయాణించాలి, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ఎలా వాహనం నడపాలన్న విషయాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగిఉండాలని సూచించారు.

## కుంటముక్కల గ్రామంలో పట్టపగలే దొంగలు హల్చల్

**తాళాలు వేసిఉన్న ఇంటిలో చొరబడి బీరువా పగులకొట్టి రూ. 1.70 లక్షల నగదు అపహరణ**



**జి.కొండూరు:జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కుంటముక్కల గ్రామంలో పట్టపగలే గుర్తు తెలియని దుండగులు హల్చల్ చేశారు. ఉదయం 9.30 గంటల సమయంలో ఇంటి తాళాలు పగులకొట్టి బీరువా లాక్ తెరచి నగదు అపహరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంటముక్కల గ్రామం లో గోళ్ళ శ్రీరామ్ ట్రాక్టర్ డ్రైవర్. ఆయన భార్య పొలం పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. గురువారం ఎప్పటిమాదిరిగానే ఇంటికి తాళం వేసి పొలం పనికి వెళ్లారు. గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పగులగకొట్టి లోపల బీరువా తెరిచి బీరువాలో ఉన్న 1లక్షా 70,000 ల రూపాయలు దొంగిలించారు. ఆ పక్కనే ఉన్న పరసా సామ్రాజ్యం ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడి బీరువా తెరిచి చూడగా అందులో డబ్బులు ఏమీ లేకపోవడంతో బట్టలన్నీ చెల్లాచెదురుగా పడవేసి వెళ్లిపోయా రు. ఇదే గ్రామంలో పద్మావతి ఇంటికి వెళ్లి ఇంటి తాళాలు పగలగొడుతున్న క్రమంలో ఇంటి తాళం పగలకపోవడంతో అక్కడినుంచి దుండగులు ఉడాయించారు. సమాచారం అందుకున్న ఎస్సై సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల నుంచి వివరాలు సేకరించారు. గ్రామంలో ఒకేసారి మూడు ఇళ్లల్లో దుండగులు చోరీకి పాల్పడ్డారని తెలిసి గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

## బ్యాంకు ఉద్యోగుల ర్యాలీ




**నూజివీడు:జనవరి 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు గురువారం నూజివీడు పట్టణంలోని హనుమాన్ జంక్షన్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి చిన్న గాంధీ బొమ్మ సెంటర్ మీదగా పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. 2024లో సెటిల్మెంట్లో ఫైవ్ డే బ్యాంకింగ్ నిర్వహించేందుకు... అంటే ప్రతి శనివారం కూడా హాలిడే ఇస్తామని సెటిల్మెంట్ చేసుకున్న ప్రభుత్వం అది అమలు చేయాలని ఎన్నోసార్లు శాంతియుతంగా ప్రభుత్వాన్ని అడుగుతూ వచ్చాం ఇప్పటివరకు దానిని ఆచరణలో పెట్టకపోవడంతో 2025 జనవరి నుండి వివిధ రకాలగా నిరసన తెలిపి మార్చిలో స్ట్రైక్ నోటీస్ ఇచ్చి ధర్నా చేయడం జరిగినది. ఆ సమయంలో సెంట్రల్ లేబర్ కమిషనర్ వచ్చి మాట్లాడే మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు మాకు న్యాయం జరగలేదని ఇప్పుడైనా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మాకు న్యాయం చేయాలంటూ ఆందోళన బాట పట్టామని బ్యాంకు ఉద్యోగులు ఆందోళనకు దిగారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చి వి వి జి రాంజీ చట్టాన్ని తీసుకో రావాలనుకోవడం అన్యాయం





**కీసర, జనవరి, 22:(వార్తా ప్రభ)**ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు గురువారం రోజు కీసర సర్కిల్ ఒకటవ డివిజన్లో మహిళా కాంగ్రెస్ బాలమణి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చి వి బి జి రాంజీ చట్టాన్ని తీసుకురావాలన్న కుట్ర తో కూడిన ఉద్దేశాన్ని గ్రామీణ ప్రజలకు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి మండలాలకు వెళ్లి ప్రజలను చైతన్యవంతం కల్పించే విధంగా చేయాలని అదేవిధంగా మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ ఒకటవ డివిజన్ లో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ రాజోల లక్ష్మి, మరియు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నిర్మల రెడ్డి, స్టేట్ సెక్రటరీ అనంతలక్ష్మి, మరియు మేడ్చల్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మరియు మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, కీసర మాజీ ఎంపీపీ సుజాత, కీసర మాజీ వార్డ్ మెంబర్ స్వప్న రెడ్డి, మరియు మహిళా అధ్యక్షులు శోభ రాణి, స్వప్న, చంద్రకళ, అరుంధతి, ముంతాజ్ బేగం, సులోచన, బాలమణి, మునీశ్వరి, సైదా, రమణమ్మ, శ్రావణి, మరియు కీసర మండల్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవోస్ కాలనీ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తాం.

**కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.**





**ఎల్బీనగర్ / వార్తాప్రభ ( జనవరి 22):** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించారు. ఆసుపత్రిలోని వైద్య సేవలు, నర్సింగ్ సేవలు,రోగుల సంరక్షణ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన చర్యలను త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆసుపత్రులను మరింత బలోపేతం చేయడంలో పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ కృష్ణయ్య, పార్టీ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.



**ఎల్బీనగర్ / వార్త ప్రభ ( జనవరి 22):** భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుంట్లూర్ గ్రామంలో నిర్వహించిన ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మ త్సవ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్ సహా ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో సెవెన్ సీటర్ ఆటోలపై ప్రత్యేక డ్రైవ్

**పత్రాలు లేని 18 ఆటోలు సీజ్**



**కూకట్ పల్లి,జనవరి 22(వార్తాప్రభ):** కూకట్పల్లి ట్రాఫిక్ పోలీసులు, కూకట్పల్లి రవాణా శాఖ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లి బస్ స్టాప్ వద్ద సెవెన్ సీటర్ ఆటోలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 18 సెవెన్ సీటర్ ఆటోలను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడపడం రోడ్డు భద్రతకు తీవ్ర ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్లు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప, కూకట్పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు,ఎస్ఐ ఫిలిప్తో పాటు ట్రాఫిక్,రవాణా శాఖకు చెందిన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కోడూరు జెడ్పి హైస్కూల్ లో పోక్సో యాక్ట్ పై విద్యార్థులకు అవగాహన





**జి.కొండూరు(కోడూరు),జనవరి 22 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కోడూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ కె.సతీష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోక్సో యాక్ట్,సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ,మైనర్లు డ్రైవింగ్ చేస్తే తీసుకునే చర్యలు,డ్రగ్స్ కు బానిసలుగా మారితే జరిగే అనర్థాలు, డిజిటల్ అరెస్ట్ లు తదితర అంశాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువు పై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.సైబర్ నేరాలు పట్ల జాగ్రత్త వహించాలని, రోడ్డు భద్రత చర్యలు పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,డిజిటల్ అరెస్ట్ లు,ఓ టి పి మోసాల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అనంతరం రహదారి భద్రత నియమాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, ఎంపీడీవో బి.వి రామకృష్ణ నాయక్, గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్, గ్రామ మాజీ సర్పంచ్,సినీ నటుడు వీరంకి వెంకట నరసింహారావు,మాజీ ఎంపిటిసి మన్నే కోటిబాబు,స్కూల్ స్థల దాత సావిత్రమ్మ, టీడీపీ నాయకుడు గేర విజయ్,పామర్తి సత్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అంశాలపై సమీక్షించిన కలెక్టరు మహేష్



**అమలాపురం,జనవరి 22 (వార్తాప్రభ) :** ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచేందుకు ఫీడ్ బ్యాక్ వ్యవస్థలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సంతృప్తి స్థాయిలు అన్నా క్యాంటీన్లు నిర్వహణ, మహిళలపై బహిరంగ ప్రదేశాల్లో వేధింపులు, గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణ చర్యలు పట్టణాలలో పారిశుద్ధ్యం మెరుగుదల,సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ అనం తరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు అమలు చేయడంతో పాటు,ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సేవలలో పారదర్శకత పెంచుతూ ప్రజల సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలన్నారు.అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి తాజాగా మెనూ విస్తరణ,సక్రమ సరఫరాకై సిబ్బంది శిక్షణ వంటి చర్యల ద్వారా సేవల నాణ్యతను పెంచాలన్నారు. తనిఖీలు నిర్వహిస్తూ సంతృప్తి స్థాయిలను నాణ్యతను పెంచాల న్నారు.మహిళల భద్రత కోసం బహిరంగ ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పెట్రోలింగ్,షీ–టీమ్స్ కార్యకలాపాల బలోపేతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఫిర్యాదుల సంఖ్యను గణనీయంగా తగ్గించాల న్నారు.గంజాయి రవా ణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేయడంతో పాటుగా చెక్? పోస్టులు, గూఢచారి సమాచారం ఆధారంగా దాడులు నిర్వహించి, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. విద్యార్థి వసతి గృహాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు,విద్యుత్, భద్రత వంటి వసతులు మెరుగుపరచాలన్నారు. నిర్వహణపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ పై అంశాలన్నింటిలోనూ ప్రగతి కనిపించేలా పూర్తి సమన్వయం వహించాలన్నారు. కొనసాగుతున్న చర్యల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం తోపాటుగా భద్రత చర్యలు చేప ట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి పి.జ్యోతిలక్ష్మి దేవి,మున్సిపల్ కమిషనర్లు వి.నిర్మల్ కుమార్ ,రవి వర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఐలాండ్ లో జాతీయపతాకం ఆవిష్కరణ..





**కాకినాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** మినిస్ట్రీ ఆఫ్ హోం ఎఫైర్స్ ఆదేశాల మేరకు, గణతంత్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు బంగాళాఖాతంలో కాకినాడ తీర ప్రాంతానికి ఆనుకొని ఉన్న హోప్ ఐలాండ్ నందు జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గోపినాథ్ జట్టి, నార్ కోస్టల్ సెక్యూరిటీ ఐజీ (విశాఖపట్నం)చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐజీ కోస్టల్ సెక్యూరిటీ గోపినాథ్ జట్టి, మరియు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఇతర పోలీసు మరియు కోస్టల్ సెక్యూరిటీ అధికారులతో కలిసి హోప్ ఐలాండ్ ను సందర్శించి, రానున్న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపినాథ్ జట్టి మాట్లాడుతూ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత మరియు తీర భద్రత పరిరక్షణలో భాగంగా దీవులను భారత భూభాగంగా గుర్తింపజేసే ఉద్దేశంతో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ విధమైన జెండా వందన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం గుర్తించిన దీవుల జాబితాలో కాకినాడ హోప్ ఐలాండ్ ఉండటం విశేషం.ఈ నేపథ్యంలో హోప్ ఐలాండ్ లో రెండవసారి జెండా వందన కార్యక్రమం నిర్వహించబడింది. హోప్ ఐలాండ్ లో ప్రస్తుతం సుమారు 80 కుటుంబాలు నివసిస్తూ, ప్రధానంగా చేపల వేటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్నారు.గత ఏడాది కూడా హోప్ ఐలాండ్ లో భారత జాతీయ జెండాను ఎగరవేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేయబడింది. ఈ కార్యక్రమంలో కాకినాడ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎన్. రామచంద్రరావు,ఇంటెలిజెన్స్ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, ఇండియన్ కోస్ట్ గార్డ్ కమాండెంట్ (JG) ఏవి. రామం,కస్టమ్స్ సూపరింటెండెంట్, కాకినాడ ఎంవి. సుబ్రహ్మణ్యం,సౌత్ మెరైన్ డిఎస్పీ, విశాఖపట్నం జి. బాలిరెడ్డి,వాకలపూడి మెరైన్ ఇన్స్పెక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి,ఒడలరేవు మెరైన్ ఇన్స్పెక్టర్ ఎంవిఎసన్ మూర్తి,కాకినాడ పోర్ట్ సిఐ పి. సునీల్ కుమార్,ఇతర అధికారులు, పుత్రయ్య పాకల (హోప్ ఐలాండ్) ప్రజానీకం పాల్గొన్నారు.

# ప్రముఖులకు ఘన నివాళి



**కృత్తివెన్ను,జనవరి 22 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు గురువారం ఆంధ్ర పితామహుడు మాడపాటి హనుమంతరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి వి ప్రసాద్ అలాగే తెలుగు భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ పూలమాలలను వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ మాడపాటి హనుమంతరావు ప్రముఖ రచయిత సంఘసంస్కర్త బహుభాషా వేత్త మరియు హైదరాబాద్ మొదటి మేయర్ ఆంధ్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి ఆంధ్ర పితామహుడుగా ప్రసిద్ధి చెందారని ఆంధ్ర మహాసభల ఏర్పాటులో ఆయన చేసిన కృషి ఎనలేనిది.కేంద్ర ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్ పురస్కారం అందుకున్న మహనీయుడిని కొనియాడారు. తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలో తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని విలువను తెలియచెప్పిన మహనీయుడు ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు బహుభాషా శాస్త్రవేత్త చరిత్రకారుడు సంఘసంస్కర్త హేతువాది గిడుగు వెంకట రామమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, మురళీ కృష్ణ, ప్రభ, రేఖ, దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జోనల్ స్థాయి స్పెల్ బీ

● విద్యార్థుల్లో భాషా నైపుణ్య అభివృద్ధి కి స్పెల్ బీ దోహదం చేస్తుంది ● జి. నాగమణి, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు






**కాకినాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** కాకినాడ జోన్––2 పరిధిలోని విద్యార్థుల్లో భాషా నైపుణ్యాల పెంపు, పద సంపదాభివృద్ధి ఆత్మవిశ్వాస వికాసాన్ని లక్ష్యంగా చేసుకుని నిర్వహించిన స్పెల్ బీ పోటీలు పి.ఎమ్. శ్రీ మహాత్మా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, గాంధీనగర్?లో గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. జోన్––2 పరిధిలోని 7 జిల్లాల నుండి వచ్చిన మొత్తం 162 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ మేధస్సు, భాషాపట్ల పట్టు, స్పెల్లింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీల ప్రాంగణం విద్యార్థుల చురుకుదనం, పట్టుదల, పోటీ స్ఫూర్తితో కళకళలాడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి మాట్లాడుతూ స్పెల్ బీ వంటి పోటీలు విద్యార్థుల్లో భాషా ప్రావీణ్యంతో పాటు ధైర్యం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. ఇవి వారి భవిష్యత్తు విజయాలకు బలమైన పునాది వేస్తాయి అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల కృషి సమన్వయంతో అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్, ఉపవిద్యాశాఖాధికారులు కె.వి.వి. సత్యనారాయణ, ఈ ప్రభాకర శర్మ, సమగ్ర శిక్ష బాలికా అభివృద్ధి అధికారిణి పి. ఉమామహేశ్వరి, మండల విద్యాశాఖాధికారులు టి. గణపతి సుబ్బారావు, సి.హెచ్. రవి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి.సత్యనారాయణ, విభా సభ్యులు ఏ. విజయ్ కుమార్, వి. మాథ్యూ బాబు, ఎస్. రాజేశ్వరి, పి.నందిని, వీర నారాయణ,దాత, విభా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ స్పెల్ బీ పోటీలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపి,భవిష్యత్తు విజయాలకు మార్గదర్శకంగా నిలిచాయి.

# గుడివాడలో ఘనంగా ఏఎన్నార్ వర్ధంతి వేడుకలు






**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** తెలుగు సినీ రంగానికి ఎనలేని సేవలు అందించిన నటసామ్రాట్, పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె. ఎస్. అప్పారావు మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు కేవలం గొప్ప నటుడే కాకుండా క్రమశిక్షణ, కష్టజీవి, అంకితభావానికి నిలువెత్తు ఉదాహరణ అని.. ఆయన జీవితం విద్యార్థులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ప్రపంచం మిమ్మల్ని ఒక మహానటుడిగా స్మరిస్తే, మేము మాత్రం వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన త్యాగమూర్తిగా స్మరిస్తామన్నారు. ప్రెసిడెంట్ యల్. ఆర్. కె ప్రసాద్ మాట్లాడుతూ విద్య ద్వారా అనేక జీవితాలను వెలుగులోకి తెచ్చిన మహనీయునికి ఏ.ఎన్.ఆర్. కళాశాల కమిటీ వినయపూర్వకంగా శిరస్సు వంచి నివాళులు అర్పిస్తోందన్నారు. యువతను శక్తివంతం చేయాలనే మీ మహోన్నత లక్ష్యాన్ని మీరు నిర్మించిన ఈ విద్యాలయ మందిరం ద్వారా మేము నిరంతరం ముందుకు తీసుకెళ్తామని హామీ ఇస్తున్నామని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. ఎస్. ఎస్. పద్మజ పేర్కొన్నారు. మీ ఆత్మీయ స్ఫూర్తి మా హృదయాల్లో ఎప్పటికీ జీవించిపోతుందని ఏ. ఎన్. ఆర్. కళాశాల కమిటీ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని అక్కినేని నాగేశ్వరరావు కి ఘన నివాళులు అర్పించారు.

**గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** జనవరి 22 కీర్తిశేషులు అక్కినేని నాగేశ్వరావు 12 వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం ఏఎన్నార్ కాలేజీ నందు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఎం దీవెన మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమా చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని సృష్టించి, తెలుగు ప్రేక్షకాభిమానుల ఆదరణ చూరగొన్న మహోన్నత వ్యక్తి అని, నాటక రంగం నుండి సినిమాల వైపు వచ్చిన ఏఎన్నార్ తన నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారన్నారు. ఆయన సినిమాలు, వాటి రికార్డులు, ఆయన పోషించిన పాత్రలు వంటి వాటి గురించి ఎంత చెప్పినా తక్కువే. సాంఘిక, పౌరాణిక, జానపద సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ ప్రతిమ, ట్రజరర్ ఎ. కృష్ణ కుమారి 204 డిస్టిక్ గవర్నర్ ఈశ్వర వెంకటేశ్వరరావు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం..



**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** బుధవారం సాయంత్రం స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో తెలుగు మహిళ, తారకరామ వాకర్స్ క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు మహిళా వాకర్స్ అధ్యక్షురాలిగా యార్లగడ్డ సుధారాణి మరోమారు బాధ్యతలు చేపట్టారు. వాకర్స్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ క్లబ్ సమాజ హితానికి తమవంతు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ మాజీ గవర్నర్ సనకా సుబ్బారావు, ఎలక్ట్ గవర్నర్ మామిళ్ళపల్లి చిన్న నారాయణరెడ్డి, వివిధ వాకర్స్ క్లబ్ నేతలు మామిళ్ళపల్లి లక్ష్మీనారాయణరెడ్డి, పిన్నమనేని వేణుగోపాలరావు, ఎంవిశేఖర్, పిన్నమనేని భవాని, ఆలయ కమిటీ అధ్యక్షులు జవ్వాజి గంగరాజు, వాకర్స్ సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణ.. వాకర్స్ నేతలు మరడాని వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా వాకర్స్ కార్యదర్శి వీరమాచనేని శైలజ, కోశాధికారి చల్లా ఈశ్వరి, తారకరామ వాకర్స్ అధ్యక్షునిగా బిఆర్ కృష్ణ, కార్యదర్శిగా జిఎన్ రావు, కోశాధికారిగా పి.సతీష్ బాబు తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

# భారత మహిళా జట్టు కబడ్డీ శిక్షకురాలుకు గౌరవ సత్కారాలు..



**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** నాటి భారత మహిళా జట్టు కబడ్డీ శిక్షకురాలు పోతినేని పద్మజా బాలకు నాటి వ్యాయమ విద్య విద్య ఉపాధ్యాయురాలు అన్నే సీతా కుమారి, అట్లూరి సవిత కుమారి, వ్యాయమ ఉపాధ్యాయురాలు యన్. కుముద్వతి, శివ లకు కైకలూరు, గుడివాడ శాసనసభ్యులు కామినేని శ్రీనివాసరావు, వెనిగండ్ల రాము రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వేంకటేశ్వరరావుల చేతుల మీదుగా సత్కారం జరిగింది. అలాగే రాజస్థాన్, హిమాచల ప్రదేశ్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి మత్తి అరుణ, కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి గంగాధర్, యం. హరి గోపాల్, మణి, రాజేష్, నాంచారయ్య మరియు తెలుగు మహిళా నాయకురాలు యార్లగడ్డ సుధారాణి తదితరులు హాజరయ్యారు.

# ఎస్.ఎస్.సి స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు



**కంకిపాడు/ పెనమలూరు,జనవరి 22 (వార్తాప్రభ) :** మండలంలోని, ప్రొద్దుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్.టి.యు రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ ఉన్నత పాఠశాలలకు చెందిన 100 మంది విద్యార్థులకు అందించినట్లు ఎస్టియు జిల్లా అధ్యక్షుడు పీకా.ఇమ్మానుయేలు అందజేశారు. ఈ సందర్భంగా ఇమానీయులు మాట్లాడుతూ దాత దేవరపల్లి బాబురావు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉత్తీర్ణత సాధించాలని ఉచితంగా మెటీరియల్ ను అందజేశారు అన్నారు. పేద విద్యార్థులకు పదో తరగతిలో రాణించడానికి ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి, ఎస్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ ఎ. శ్రీనివాస మూర్తి,కంకిపాడు మండల్ అధ్యక్షులు పి. సురేష్ బాబు,కె.జె.మోహన్ రావు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ..



**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** జాతీయ స్థాయిలో నవర్స్ ఎడ్యుటెక్ ప్రై లిమిటెడ్ వారు అక్టోబర్ 10న నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన నేషనల్ అస్ట్రానమి అండ్ సైన్స్ ఒలింపియాడ్ లో స్థానిక డా॥ కె.కె.ఆర్స్ గౌతమ్ స్కూల్ 4 వ తరగతి విద్యార్థులు 8 మంది, 5 వ తరగతి విద్యార్థులు 17 మంది, 6 వ తరగతి విద్యార్థులు 12 మంది, 7 వ తరగతి విద్యార్థులు 9 మంది, 8 వ తరగతి విద్యార్థులు 12 మంది, 9 వ తరగతి విద్యార్థులు 16 మంది మొత్తం 74 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించి ఫిబ్రవరి నెల 3, 4 వ తేదీలలో జరిగే 2వ లెవల్ ఆన్‌లైన్ పరీక్షకు అర్హత సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతి లు అభినందించారు.

# భీమేశ్వరాలయ అభివృద్ధికి రు.10వేల వితరణ



**గుడివాడ,జనవరి 22 (వార్తాప్రభ) :** భీమేశ్వరాలయం అభివృద్ధికి దాతలు అందిస్తున్న ప్రోత్సాహం సహకారం అభినందనీయమని ఆలయ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్న పట్టపు వెంకట సత్యనారాయణ (చిన్న), కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు లు తెలిపారు. స్థానిక వలివర్తిపాడు రోడ్డుకు చెందిన పి అప్పారావు, పార్వతి దంపతులు ఆలయానికి 10,116 రూ॥లను చిన్న మరియు గోపాలరావులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్న, వేణుగోపాలరావులు మాట్లాడుతూ పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన చారిత్రక ప్రాశస్త్యం గల భీమేశ్వరాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలన్నారు. ఇప్పటికే రాజగోపురం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని గోశాలకు త్వరలోనే స్లాబు వేయిస్తామని తెలిపారు. నూతన దేవస్థానం పాలక కమిటీ ప్రమాణ స్వీకారం తదుపరి మరింత శరవేగంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆలయాభివృద్ధికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# వైభవంగా బాలే మస్తాన్ షా వలి గంధం మహోత్సవం





**నందిగామ,జనవరి 22 (వార్తాప్రభ) :** చందాపురం గ్రామ శివారులోని హజరత్ సయ్యద్ బాలే మస్తాన్ షా వలి(ర అ)వారి 41వ ఉరుసు మహోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది.బాలే మస్తాన్ షా వలి కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్( పితాన్ మేస్త్రి) పర్యవేక్షణలో స్థానిక ఉర్దూ స్కూల్ వద్ద దర్గా ముజావరు సయ్యద్ సర్దార్ ఇంటి నుండి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ బాలే మస్తాన్ షావలి గందోత్సవం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చందాపురం శివారులోని దర్గా లోని హజరత్ సయ్యద్ బాలే మస్తాన్ షావలి కి గంధం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.నేటి రాత్రి దర్గాలో జరిగే దీపారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ బాజీ, షేక్ మొహమ్మద్, షేక్ ఇమామ్ హుస్సేన్, షేక్ సమీర్, షేక్ గౌస్ మొహద్దీన్, షేక్ రహీముద్దీన్ తదితర భక్తులు పాల్గొన్నారు.

